
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
ఆదివారం 15, జనవరి2022 16 పేజీలు

## తెలంగాణ ఆచరిస్తే.. దేశం అనుసరిస్తుంది

బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మంత్రి హరీష్‌రావు



వివరాలు మెయిన్‌లో...

# పెద్దాయనకు పెద్ద పీట

- ఈ నెలాఖరులోగా కీలక బాధ్యతలు
- బీజేపీ బలపడకుండా బీఆర్ఎస్ వ్యూహం
- ఎలక్షన్ టీంలో తుమ్మలకు చోటు
- జిల్లా రాజకీయాల్లో మళ్ళీ పూర్వ వైభవం



ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మళ్లీ మంచి రోజులొచ్చాయి. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కారు స్టీరింగ్ బాధ్యతలు పెద్దాయన భుజస్కందాలపై పడబోతున్నాయి. జిల్లాలో వేగంగా మారిపోతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో తుమ్మల అవసరాన్ని గుర్తించిన అధిష్టానం ఆయనకు ఇప్పటికే స్పష్టమైన సంకేతాలిచ్చినట్లు తెలుస్తోంది. ఈ నెల 18న ఖమ్మంలో జరగనున్న బీఆర్ఎస్ బహిరంగ సభ బాధ్యతలను చూస్తున్న తుమ్మలకు ఈ నెలాఖరులోగా కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. ఎలక్షన్ టీమ్‌ను సిద్ధం చేసే క్రమంలో రాష్ట్రష్ట మంత్రివర్గంలో కొన్ని కీలక మార్పులు ఉంటాయని వార్తలు వస్తున్న నేపథ్యంలోనే తుమ్మలను అధిష్టానం యాక్టివ్ చేయడంతో ఆయన అభిమానుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

2 లో..

# సంక్రాంతి సందడి



2 లో..

## ఘనంగా భోగి వేడుకలు

## ముంగిళ్లలో రంగవల్లుల కళకళలు

ప్రభాతవార్త , కొత్తగూడెం

ముత్యాల ముగ్గులు,రత్నాల గొబ్బెమ్మలు పతంగుల హంగామా, గంగిరెద్దుల కోలాహలం, హరిదాసు కీర్తనలతో సాంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి పండుగ. మూడు రోజుల సంక్రాంతి పర్వదినంలో భాగంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ప్రజలు భోగి పండుగను ఘనంగా జరుపుకున్నారు. పట్టణాలతో పాటు పల్లెల్లోని ఆయా ఆలయాల్లో వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సూర్యుడు భూమధ్య రేఖకు దిగువన ఉన్న దక్షిణాయనం ముగించుకొని మకర రాశిలోకి ప్రవేశిస్తూ ఉత్తరాయణం ప్రారంభించే పుణ్యకాలంలో మకర సంక్రాంతిని జరుపుకోవడం సాంప్రదాయం.

## బాలుడి కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు

వివరాలు వెల్లడించిన ఏఎస్పీ రోహిత్‌రాజ్



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలంలో గత వారం రోజుల క్రితం కిడ్నాప్ అయిన బాలుడి కేసు మిస్టరీకి తెరపడింది. భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో ఈ నెల 6వ తేదీన 8 సంవత్సరాల బాలుడు అదృశ్యమయ్యాడని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బాలుడి ఆచూకీ గురించి భద్రాచలం ఏఎస్పీ పర్యవేక్షణలో

16 లో..






# పెద్దాయనకు పెద్ద పీట

(మొదటి పేజీ తరువాయి..)

అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో కాక రేపుతున్న ఖమ్మం రాజకీయాలపై అధిష్టానం దృష్టి సారించింది. రాజకీయ చాణక్యుడిగా పేరున్న తుమ్మల నాగేశ్వరరావుకు కీలక బాధ్యతలు అప్పగించడం ద్వారా ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాలపై ఆయన ప్రభావం ఉండేలా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఓ వైపు తెలంగాణలో తిరిగి బలపడటానికి తెలుగుదేశం పార్టీ ఖమ్మం వేదికగా బహిరంగ సభ నిర్వహించడం , మరో వైపు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీజేపీ వైపు అడుగులు వేస్తున్న క్రమంలో జిల్లాలో బీఆర్ఎస్ కోటకు కొంత బీటలు వారే పరిస్థితి నెలకొంది. ఇటు టీడీపీ బలపడినా, అటు బీజేపీ బలపడినా నష్టం బీఆర్ఎస్ పార్టీకే కావడంతో పరిస్థితిని గమనించిన అధిష్టానం నష్ట నివారణ చర్యలకు ఉపక్రమించింది. గత కొంత కాలంగా బీఆర్ఎస్‌తో అంటీముట్టనట్లుగా ఉంటున్న తుమ్మలను ఇప్పటికే బుజ్జగించిన అధిష్టానం ఖమ్మం సభ విజయవంతంలో ఆయన సేవలను వినియోగించుకుంటున్న విషయం విధితమే.

ఒక ఖమ్మం సభతోనే కాకుండా సత్తుపల్లి, ఇల్లందు, మధిర, ఖమ్మం నియోజకవర్గాల సన్నాహక సమావేశాలకు కూడా మంత్రి హరీష్‌రావు తుమ్మలను తోడుగా తీసుకెళుతున్నారు. పలు సమావేశాల్లో తుమ్మలపై ఉన్న బాధ్యతను కూడా హరీష్‌రావు పదేపదే గుర్తు చేస్తున్నారు. దీంతో బీఆర్ఎస్‌కు తుమ్మల నడుమ ఉన్న దూరం పూర్తిగా తగ్గిపోగా 18న ఖమ్మం సభ అనంతరం తుమ్మలకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అయితే ఆ బాధ్యతలు ప్రభుత్వ పరంగా ఉంటాయా? పార్టీ పరంగా ఉంటాయా అన్నది వేచి చూడాల్సి ఉంది. బీఆర్ఎస్ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం కేంద్రంలో మంత్రివర్గ విస్తరణ జరిగిన తర్వాత ఇటు రాష్ట్రంలోనూ మార్పులు, చేర్పులు ఉంటాయని తెలుస్తోంది. అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్‌లు ఎన్నికల టీమ్‌ను సిద్ధం చేసుకునే క్రమంలో మంత్రి వర్గంలో మార్పులు, చేర్పులు చేయబోతున్నట్లు తెలుస్తోంది. అయితే కేంద్ర మంత్రి వర్గ విస్తరణపై స్పష్టమైన సంకేతాలుండగా రాష్ట్రంలో మాత్రం మంత్రివర్గంలో మార్పులు, చేర్పులపై ఆశావాహులు ఎప్పుడో ఆశలు కోల్పోయారు. అయితే అనూహ్యంగా ఇక్కడ కూడా మళ్లీ మంత్రివర్గం మాట వినబడుతుండటంతో మళ్లీ తుమ్మల నాగేశ్వరరావు వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. ఈ కోద్ది కాలానికి మంత్రివర్గంలో చోటు కోసం తుమ్మల వంటి సీనియర్ నేత ఊవిళ్ళూరే పరిస్థితి లేనప్పటికీ జిల్లా అవసరాల రీత్యా అధిష్టానమే ఈ ఆఫర్ చేయవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. ఒక వేళ మంత్రివర్గ విస్తరణ అవకాశాలు లేకపోయినప్పటికీ రానున్న ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తుమ్మల పర్యటించాల్సి ఉన్న నేపథ్యంలో ప్రోటోకాల్ ఉండేలా ప్రభుత్వ పరంగా కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలు కూడా లేకపోలేదు. ఒక వేళ మంత్రివర్గ విస్తరణ జరిగి తుమ్మలకు అవకాశం కల్పించాల్సి వచ్చినా శాసనసభ గడువు ముగుస్తున్న దృష్ట్యా ఎమ్మెల్సీ ఎంపిక వంటి తలనొప్పులు ఉండే అవకాశం లేకపోవడం ఆయనకు కలిసొచ్చే అంశంగా చెప్పవచ్చు. ఏదేమైనప్పటికీ ఈ నెల 25 తరువాత ఏ క్షణంలోనైనా తుమ్మలను ప్రభుత్వ పరంగా కానీ, పార్టీ పరంగా కానీ కీలక పదవి వరించబోతుందనడంలో మాత్రం ఎటువంటి అతిశయోక్తి లేదు.

# సంక్రాంతి సందడి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతి ఇంటా ఉదయాన్నే రేగుపళ్లు, నువ్వులు కలిపిన నీళ్లతో అభ్యంగన స్నానం చేసి ఇష్ట దేవతలను పూజించడం ఆనవాయితీగా లోగిళ్లల్లో శోభాయామానంగా రంగవల్లులు తీర్చిదిద్ది పౌష్యలక్ష్మిని అపూర్వంగా స్వాగతించారు. శాస్త్రీయంగా ఆవుపేడతో కలిపి చల్లి రంగురంగుల ముగ్గులు వేసి వాటిలో ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచారు. గొబ్బెమ్మల చుట్టూ పూలు, రేగిపళ్లు, నవధాన్యాలను పసుసు, కుంకుమలు వేసి పూజించారు. కొత్త ధాన్యాలతో చేసిన పిండివంటలను ఆరగించడం ఈపండుగ ప్రత్యేకత.

**బోగి పండుగ విశిష్టత :**

బోగి పండుగ సందర్భంగా సాయంత్రం చిన్న పిల్లలందరికీ బోగిపళ్లు పోయడం సాంప్రదాయం. ఆయా ప్రాంతాల్లో చాటాచోట్ల ఇలాంటి దృవ్యాలు కనిపించాయి. సూర్యుడికి ఇష్టమైన రేగుపళ్లను వైద్యపరంగా రేగుపండ్లకు ప్రత్యేక స్థానం ఉంది. నేత్ర, జీర్ణ సంబంధమైన సమస్యలు నివారిస్తాయి. అందుకే బోగినాడు పదేళ్లలోపు పిల్లల తలపై రేగిపళ్లు చిల్లర నాణేలు పాలకాయలు పోస్తారు. ఇలా చేస్తే వారు దీర్ఘాయుష్మంతుడవుతారని నమ్మకం. సంక్రాంతి పర్వదిన వేళ ముంగిట్లో రథ ముగ్గు, రంగవల్లులను తీర్చిదిద్దారు. రథం ముగ్గు ద్వారా సూర్య భగవానున్ని స్వాగతిస్తున్నట్లు మన పూర్వికుల విశ్వాసం. కొత్తవరి అన్నం పొంగలి చేసి ఆరగించడం ఈపర్వం విశిష్టత. కొత్త అల్లుళ్లు సంక్రాంతి పర్వదినం ముత్తయిదువలు సంక్రాంతి నోములు నోముకుంటారు. మరుసటి రోజు ఇరుగు పొరుగు వారికి నమ్మకం నోములు వాయినంగా ఇచ్చిపుచ్చుకుంటారు. పట్టణాల్లో రంగులు సంక్రాంతి నోముల సందడి గరిక, ఆవుపేడ, నవధాన్యాలు, బంతిపూలు సైతం విక్రయిస్తారు. పల్లె, పట్టణవాసులతో సంక్రాంతి భోభను సంతరించుకుంటుంది. వైభవంగా భోగి పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు. అలాగే ముగ్గులు మన సంస్కృతి సాంప్రదాయాలను అతీతంగా మకర సంక్రాంతి మనకు ముగ్గుల పండుగ ఇంటి ముందు ముగ్గులు వేసే ఆచారం పూర్వకాలం నుంచే ఉంది. ఉదయాన్నే నిద్రలేచి ముంగిట్లో ముగ్గులు వేయడం తెలుగు రాష్ట్రాల్లో భారతీయ హిందువులందరికీ దినచర్య. ముగ్గులు అష్టలక్ష్మలకు స్వాగతం పలకడానికి ముంగిట్లో అలంకరించిన ముగ్గులే మన సాంప్రదాయం.

# జాడలేని మినీ జాతర పనులు!



**తాడ్వాయి, ప్రభాతవార్త :**

కోట్లాది మంది భక్తులకు కొంగు బంగారమైన మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతరకు వేళ అయ్యింది. ఫిబ్రవరి 1, 2, 3, 4 తేదీలలో జాతర ఉన్నప్పటికి పనులు మాత్రం జాడ లేవని ఆరోపణలు వస్తున్నాయి. మినీ జాతరపై ఐటిడిఏ పీవో అంకిత్ ఇప్పటికీ రెండు దఫాలుగా మేడారంలో ఆయా శాఖ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. జాతర పనులు జనవరి 15 నుండి ప్రారంభించాలని కరాకండీగా చెప్పారు. అయినప్పటికి ఆయా శాఖల అధికారుల్లో ఎలాంటి చలనం లేకుండా పోయింది. విద్యుత్ శాఖ అధికారులు మాత్రం నాలుగు కష్టర్ టీములుగా పనిచేస్తున్నారు. 10 అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లను అమరుస్తామని అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో జాతర ఏరియాలలో పనులను ముమ్మరం చేశారు. మిగతా శాఖ అధికారులు మాత్రం కనపడడం లేదంటున్నారు. సమ్మక్క సారలమ్మ మినీ జాతర పండుగ ఇంకా 16 రోజులే మిగిలి ఉంది. భక్తుల రద్దీ పెరిగినందున గద్దెల చుట్టే కాకుండా, జంపన్నవాగు, జాతర పరిసరాలలో భక్తులు విడిది చేస్తున్నారు. ముఖ్యంగా త్రాగునీరు లేకపోవడంతో దాహంతో అలమటిస్తున్నారు. బయట షాపుల నుండి ప్లాస్టిక్ టిన్నులలో త్రాగునీటిని తెచ్చుకుని దాహం తీర్చుకుంటున్నారు. పారిశుద్ధ్య పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా ఉన్నాయి. జాతర పనులు చేపట్టేందుకు ప్రభుత్వం కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి రూ.2.82 కోట్లను విడుదల చేసింది. ఈ నిధులతో జనవరి 15 లోపుగానే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించినట్లు ఐటిడిఏ పీవో వెల్లడించారు. అయినప్పటికి ఏడు శాఖల అధికారులు మాత్రం పనులు చేపట్టేందుకు మేడారం వైపు కన్నెత్తి చూడడం లేదు. జాతర రేపో మాపో అనగా కంటి తుడుపుగా పనులు చేయడం .. వదిలివేయడం ఆనవాయితీగా వస్తుందంటున్నారు. లక్షలాది రూపాయలతో చేపట్టిన పనులను తూ .. తూ .. మంత్రంగా చేసి వదిలివేస్తున్నారు. జాతరలో చేపట్టే పనులు నాణ్యత లేకుండా చేయడంతో మరుసటి రోజే పాడైపోతున్నాయి. అంతేకాకుండా అధికారులు పర్సంటేజీలు, కాంట్రాక్టర్‌లు కాసులు కురిపిస్తున్నాయి.

# గ్రామీణ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి14 ప్రభాతవార్త :**

ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తెలిపారు. శనివారం మండలంలోని చాగల్లు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కడియం ఫౌండేషన్ సహకారంతో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 15వ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాపోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండాలనే తలంపుతో సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని క్రీడాకారులను క్రీడల ద్వారా ప్రోత్సమిస్తున్నారని తెలిపారు. సీఎంను ఆదర్శగా తీసుకుని కడియం ఫౌండేషన్ సహకారంతో ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లా మెగా క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎడవెల్లి కృష్ణారెడ్డి, బెలిదె వెంకన్న, మారజోడు రాంబాబు, ఎడ్ల వెంకటస్వామి, రజాక్‌యాదవ్, తీగల కరుణాకర్‌రావు, అన్నం బ్రహ్మారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, పోగుల సారంగపాణి, తోటకూరి గట్టయ్య, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బూర్ల శంకర్, దోమల ప్రభాకర్, కోతిరాములు, ఎలమకంటి నాగరాజు, హఫీజ్, జీడిప్రసాద్, చింతకింది సుధాకర్ పాల్గొన్నారు.



# పాడి పంటలను పెంపోందించడానికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి




**నర్సంపేట, జనవరి 14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో పాడి పంటలను పవుసంపదను పెంపొందించడానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం శాంతి సేనా రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పశువుల అందాల పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో పాడిపశువులను పశుసంపదను పెంపొందించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. గోదావరి నది జలాలను పాఖాల, రంగాయ, చెరువు, మాదన్నపేట చెరువులో నిపండం జరిగింది. దీంతో నియోజకవర్గంలో పంటదిగుబడి పెరిగిందన్నారు. రైతు సంఘాలతో ఎఫ్‌పీవోలను ఏర్పాటు చేసి విత్తన ఉత్పత్తి యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. పంట కొనుగోళ్లు, చేపట్టడం, ధాన్యం నిల్వల కోసం లక్ష టన్నుల గోదాంలను నిర్మించడం జరిగిది. రైతుల కోసం సబ్సిడీ కరెంటు మోటర్లు, ట్రాక్టర్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, మాజీ ఎంపిపి, మాజీ చైర్మన్ ఎంపిపిలు, ఏసీపీ సర్పంచ్‌లు సంఘ బాద్యులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజ అభివృద్ధి




**పాలకుర్తి, జనవరి14 ప్రభాతవార్త :**

చదువుతోనే సమాజ అభివృద్ధితోపాటు ప్రజల్లోచైతన్యం కలుగుతుందని ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. శనివారం మండలంలోని పెద్దతండా కె లో విద్యసామాజిక అవగాహన సదస్సు కార్యక్రమానికి ప్రొఫెసర్ ఖాసీం స్టేషన్‌ఘన్‌పూర్ తహసీల్దార్ పూల్‌సింగ్ సీఐ కాశీరాంనాయక్, పాలకుర్తి ఎస్ఐ శ్రీకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖాసీం మాట్లాడుతూ విద్యతోనే అన్ని కులాల్లో చైతన్యం వస్తుందని ఆయన అన్నారు. ప్రత్యేక ఆచార సంస్కృతి సాంప్రదాయాలు ఉన్న కులాలకే ప్రత్యేక గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు.

అన్నికులాలు చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని చదువుతోనే దేశంలో ఎందరో గొప్ప గొప్ప వ్యక్తులుగా ఎదిగారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని అన్నారు. ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను బానిసలుగా చేస్తుందని ఆయన అన్నారు. చరిత్ర పురుషుడు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. తండాలో రెండునెలల క్రితం స్వర్ణ మురళి దంపతులు క్షణికావేశంతో ఆత్మహత్య చేసుకోవడంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారని, ఈసంఘటన తనను ఎంతగానో కలచివేసిందన్నారు.

తండావాసులు ఉద్యోగులతో కలిసి యువజన సంఘం బాధ్యులు రూ.1.70లక్షలు సేకరించి ఇల్లలకు ఇవ్వడం గర్వించదగిన విషయమని అన్నారు. అనంతరం చెక్కును కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ లావుడ్యా శాంతి ఎంపీటీసీ లలిత బంజార సంఘం నాయకులు నరేందర్ పవార్, రాజారాం నాయక్, కిషన్‌నాయక్, రాజునాయక్, డాక్టర్ రవిరాథోడ్, సుధాకర్, దేవానాయక్, ఎల్. శ్రీనివాస్ నాయక్, యాకూబ్‌నాయక్, మల్లునాయక్, మురహరి, దేవేందర్, తిరుపతి భాస్కర్ పాల్గొన్నారు.

# వైభవంగా సహస్ర 1008 హనుమాన్ చాలీసా పారాయణం

**కామేపల్లి, ప్రభాతవార్త:**
లోక కళ్యాణర్థమై కామేపల్లి బాల త్రిపుర సుందరి సహిత ఇష్టకామేశ్వరిస్వామి దేవాలయంలో సహస్ర హనుమాన్ చాలీసా పారాయణం శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా తొలుత శివునికి పంచామృతాభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, హనుమాన్ పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం



18హనుమాన్ చాలీసా పారాయణాన్ని ప్రముఖ సంకీర్తనచార్యులు కేశగాని వెంకటేశ్వర్లు తాత, భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజి ప్రారంభించారు. ఈ నెల 24వ,తేది వరకు హనుమాన్ చాలీసాతో పాటు సుందరకాండ పారాయణం జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమంతుడు కృపకు పాత్రులు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భక్త మండలికి చెందిన గొట్టుపర్తి నాగభూషణరావు, పెరుగు సైదులు, బైరోజు శ్రీనివాసాచారి, పొరుళ్ల నర్సింహారావు, నాగయ్య, వెంకటేశ్వర్లు, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె, పట్టణాల్లో సందండి చేసే సాంప్రదాయాల సంక్రాంతి

**వైరా, జనవరి14,ప్రభాతవార్త:**
హిందూ సాంప్రదాయంలో ప్రతి ఆచారం, సాంప్రదాయం వెనుక భౌతికం, మానసికం, ఆధ్యాత్మికం అనే మూడు ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయి. సంక్రాంతి అంటే పిండివంటలు చేసుకోవడం, దేవాలయాలకు వెళ్లి దండం పెట్టుకోవడమే కాదు, మన పెద్దలు అనుసరించే సాంప్రదాయాలు వెనకున్న మర్మం ఏమిటి?



వాటి నుంచి మనమేం నేర్చుకోవాలి? చాందసత్వానికి పోకుండా శాస్త్రీయంగా ఎలా అర్థం చేసుకోవాలి.

***ముగ్గులు...***
***ఓర్పును నేర్పే కళ...***

ఇంటి ముందు లోగిళ్ళలో ఒక పెద్ద రథం ముగ్గో, నక్షత్రం ముగ్గో, సర్వవాకిళ్ళు ముగ్గో వేస్తే చాలు. గంటసేపు ట్రెడ్‌మిల్ మీద వ్యాయామం చేసిన శ్రమకు సమానం. ముగ్గు వేయడం అంటే బోలెడన్ని చుక్కలు పెట్టాలి. వాటన్నింటిని కలుపుతూ లైన్‌లు వేయాలి. ఒక ఆకారాన్ని తీసుకురావాలి. శరీరానికి ఓర్పును, నేర్పును అందించే ఫజిల్ సాల్వింగ్ లాంటిది. ముగ్గులు మనకో తాత్విక దృక్పధాన్ని తెలియజేస్తాయి.

**బోగిమంటలు...**
వ్యామోహానికి నిప్పు

మనుషుల మీదైనా వస్తువుల మీదైనా వెర్రి వ్యామోహం పనికిరాదు. కరుడుగట్టిన అలాంటి కోరికలేవైనా ఉంటే వాటిని వదిలించుకోవాలి. అప్పుడే జీవితం నిశ్చింతగా ఉంటుంది. ఈ మాటను ఊరికే చెబితే ఎవరు వినరు. బోగిమంట రూపంలో చెబితే వింటారన్నది పెద్దల నమ్మకం. మన లోపల పాతకుపోయిన పాతను వదిలించుకోవడానికి బోగిమంట ఉపకరిస్తుంది. ఒక పూలతోట మీదుగా గాలి వెళితే అది సుగంధభరితం అవుతుంది. అదే గాలి ఒక మురికికాల్వ మీదుగా వెళితే దుర్గంధంగా మారిపోతుంది. మనిషి ప్రాణం కూడా అంతేః మనిషి ఏ స్థితిని బట్టే పునర్జన్మ దక్కుతుంది. కాబట్టి వ్యామోహాలకు దూరంగా ఉండమంటుంది బోగిమంట. పాడైపోయిన పాత వస్తువునే అంత సులువుగా వదులుకోకపోతే, రేపొద్దున తుచ్ఛమైన ప్రాణాన్ని స్వేచ్ఛగా ఎలా వదలగలుగుతావు? అంతవరకు ప్రాణభయంతో నిశ్చింతగా ఉండగలవా? ఉండలేవు. అందుకే నీలోని పాతను బోగి మంటతో పాటు వదిలేయి.

***గంగిరెద్దులు, హరిదాసులు***
***బిక్షానికి ఓ ధర్మం...***

ఏ పనీ చేయకుండా బిచ్చ మెతునతకోవడం ధర్మం కాదు. గంగిరెద్దుల వాడైనా , హరిదాసైనా ఏదో ఒక మంచి విషయాన్ని చెప్పే బిచ్చమెత్తుకుంటారు. గంగిరెద్దుల వాడైతే ఇళ్ళు కలవాళ్ళు ఏదిచ్చినా గంగిరెద్దు మీద వేస్తాడు



తప్ప చేతికి తీసుకోడు. హరిదాసు కూడా ఏడాదికి ఒకసారే వచ్చి హరినామకీర్తనలు పాడి, గిన్నెడు బియ్యం తీసుకొని సంతృప్తిగా ఇంటికెళ్లిపోతాడు. పండుగ పోయాక మళ్లీ ఏ వీధిలోను కనిపించడు. హరిదాసు ఇంటి ముందుకొచ్చి గొబ్బెమ్మల్ని తొక్కి వెళితే మంచిది.

***గుమ్మడికాయ...***
***తీగల్లా అల్లుకుపోవాలి...***

ఎప్పుడూ గుర్తుకురాని గుమ్మడి సంక్రాంతి రోజున గుర్తుకొస్తుంది. గుమ్మడి ఆకారం విశ్వస్వరూపానికి ప్రతీక, గుమ్మడి పాదు కూడా విస్తృతంగా అల్లుకుపోతుంది. మనిషి జీవితాన్ని కూడా ఎంత విస్తృతి చేసుకుంటే అంత ఉత్తమం. ఇరుకైన మనస్తత్వం కలిగి ఉంటే ఇరకాటంలోనే ఉండిపోవాల్సి వస్తుందని గుమ్మడి చెబుతుంది.

**గొబ్బెమ్మలు...అసహ్యం నుంచి అద్భుతం**

కృష్ణ భక్తురాలైన గోపెమ్మ అనే పేరు నుంచి పుట్టిందే గొబ్బెమ్మ. ఈ భూమి మీద ఉన్న దేనిని అసహ్యించుకోకూడదు. జీవి కడుపులో ఉన్నంతకాలం పవిత్రమైంది. తల్లి కడుపు దాటి నేల మీద పడగానే అపవిత్రమైపోతుంది. అందుకే నేల మీద పడని ఆవే పేడతోనే గొబ్బెమ్మలను చేస్తారు.

***బోగి పండ్లు..***
***యోగిత్వం...బదరీఫలం***

సంక్రాంతి వస్తే పిల్లలకు బోగిపండ్లు పోసి మురిసిపోతుంటారు తల్లిదండ్రులు. ఇప్పుడైతే ఈ



సాంప్రదాయం తగ్గింది కాని ఒకప్పుడు పిల్లలున్న ప్రతి ఇంట్లో బోగిపండ్ల దృశ్యాలు కనువిందు చేసేవి. అనాది నుంచి వస్తున్న సాంప్రదాయం ఇది. బోగిపండ్లు లేదా రేగుపండ్లలో ఎనలేని ఔషద గుణాలు ఉన్నాయి. చలికాలంలో ఎవరికైనా తీసుకుంటే కాని సమస్య తొలగిపోదు. శరీరంలో వేడిని పుట్టించే రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి. బదరీవనం( రేగుపండ్ల తోట) వేదవ్యాసుడు తపస్సు చేసేవాడన్న మరో ఐతిహ్యం కూడా ఉంది. హిందూ సంస్కృతిలో రేగుపండ్లకున్న ప్రాశస్త్యాన్ని దృష్టిలో పెట్టుకునే



పండుగ పూట పిల్లలకు చిల్లర నాణెలతో కలిపి బోగిపండ్లు పోస్తారు. ఆ సమయంలో తల మీద చిల్లర పెడితే బోగి అవుతారని, రేగుపండ్లు మాత్రమే నిలబడితే యోగి అవుతారన్నది ఒక విశ్వాసం.

***గాలిపటం***
***దారంలాంటిది జీవితం***

ప్రతి మనిషికి ఆత్మ నిగ్రహం అవసరం. అది లేకపోతే జీవితంలో ఎన్నో సమస్యలన్ని కొని తెచ్చుకోవాల్సి వస్తుంది. సన్నని దారంతో ఆకాశంలో ఎగిరే గాలిపటాన్ని అదుపులో పెట్టగలిగినట్లు. గాలిపటానికి ఎన్ని రంగులున్నా ఎంత పొడువు తోక పెట్టుకున్నా ఎవరింటి మీద వాలినా దారం చుట్టక తప్పదు, అదే సూత్రం మనిషికి వర్తిస్తుంది.

***కోడిపందేలు...***
***యుద్ధనీతిని గెలిపించే పందెం***

పండుగ పరమార్థాన్ని మరిచిపోయి దానిని పరహింసగా మార్చాం. నేడు జరుగుతున్న కోడిపందేలే అందుకు నిదర్శనం. కోడిపందేలకు తరాల చరిత్ర ఉంది. కాని ఆ రోజుల్లో కోళ్ళకు కత్తులు కట్టి ఆనందించేవారు కాదు. ఇప్పుడు కత్తులు కట్టి డబ్బు కట్టలు పెట్టి జూదంగా మార్చేశారు. పల్నాటి కాలంలో మాచర్ల గురజాల మధ్య గొడవ యుద్దానికి దారితీసింది. అలాంటి సమస్యను కోడిపందెమే పరిష్కరించింది. యుద్ధనీతిని తెలియజేసింది.

***పశు పూజలు శ్రమకు కృతజ్ఞత***

సంక్రాంతికి ఇంటి నిండా ధాన్యం వచ్చిందంటే అది పశువుల పుణ్యం. ఏడాది పొడవునా పశువులతో చాకిరి చేయించడమే కాదు. పండుగ రోజైనా వాటిని పూజించి కృతజ్ఞత చెప్పుకోవాలంటుంది. పశువుల పూజ ఆ రోజు రైతులు నాగలి కట్టరు. ఎద్దుల మీద కాడి మోపరు. బండ్లు తోలరు. అందుకే కనుమ రోజు కాకైనా కదలదు అంటారు.



## నేరాలు-దారుణాలు

## క్రికెట్ కప్‌లో విజేతలకు బహుమతి ప్రధానం



**పెనుబల్లి, జనవరి 14, ప్రభాతవార్త**
పెనుబల్లిలో శనివారం జరిగిన క్రికెట్ కప్ ఫైనల్లో గెలిచిన తిరువూరు టీమ్‌కు, రన్నర్స్‌గా నిలిచిన జూలూరుపాడు టీమ్‌లకు ముఖ్య అతిధులుగా విచ్చేసిన సత్తుపల్లి రూరల్ సీఐ హనూక్, వియం. బంజర్ ఎస్సై సూరజ్ చేతులమీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బొర్రా శ్రీనివాస్, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరరావు, ఎన్‌వికె. ప్రసాద్, మల్లెల రాజ తదితరులు పాల్గొన్నారు.


## లయన్స్ సభ్యుల పుట్టినరోజు వేడుకలు



**వైరా, జనవరి14,ప్రభాతవార్త:**
వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ గద్దె నీరజ, చింతలపూడి వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధ దంపతులకు రూ.3వేలు, నిత్యావసర సరుకులు పంపిణీ, అంగన్‌వాడీ కేంనరదానికి కుర్చీలు, వాటర్ బాటిల్స్, ప్లేట్స్ అందించారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న సభ్యులను కేక్ కటింగ్ చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, సభ్యులు నూకల శ్రీనివాసరావు, మాదినేని సునీత, పెనుగొండ ఉపేందర్‌రావు, ఏపూరి రాజారావు, కాటేపల్లి రామకృష్ణ, చక్రవర్తి, వై.బుచ్చిరామారావు, చెరకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మదన్‌లాల్

**వైరా, జనవరి14,ప్రభాతవార్త:**



వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇంట సంతోషాన్ని నింపాలని, సంక్రాంతి సంబరాలను ఆనందంతో జరుపుకోవాలని అన్ని వర్గాల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు బానోతు మదన్‌లాల్ శుభాకాంక్షలు తెలిపారు.

## పోడు భూములకు పట్టాలివ్వాలి

**జ మహబూబాబాద్ రూరల్, జనవరి 14, ప్రభాతవార్త:**
అనేక సంవత్సరాలుగా గిరిజన, ఇతర వర్గాల రైతులు పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంటే ఆ పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టడం సరికాదని సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ నాయకులు ఎస్‌కె. తాజ్ పాషా శనివారం ఒక ప్రకటన ద్వారా తీవ్రంగా ఖండించారు. నవంబర్ నెలలో పోడు సాగుదారుల నుండి ధరఖాస్తులు తీసుకొని సుమారు 14 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చూపలేదన్నారు.




## మండలంలో ఘనంగా భోగి సంబురాలు

**-రంగవల్లికలతో ఇళ్ళ ముంగిట్లో అలంకరణ**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*




తెలుగువారి పండుగ సంక్రాంతి సందర్భంగా భోగి రోజు మండలంలోని



భోగి సంబురాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునుంచే భోగి మంటలు వేచి అప్పటి వరకు దాచి ఉన్న పాత సామానులను భోగి మంటల్లో వేసి భవిష్యత్తు మంచిగా శుభంగా జరగాలని ఆకాంక్షిస్తూ భోగి మంటలలో పాత వస్తువులను కాల్చారు. మహిళలు ఇంటి ముందు రకరకాల రంగవల్లికలతో అలంకరణ చేసి ఆవు పేడతో తయారుచేసిన గుంపులను నవధాన్యాలు కలిపి రేగి పండ్లను అమర్చారు.



## వైభవోపేతంగా శ్రీగోదారంగనాయకులస్వామి కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని వెంకటేశ్వరకాలనీలో గల శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవాయలం నందు శనివారం శ్రీగోదారంగనాయకులస్వామి వారి కళ్యాణం వైభవోపేతంగా జరిగింది. ధనుర్మాసం చివరి రోజు సందర్భంగా



పండితులు ఆరుట్ల నారాయణాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుండి 7.30 గంటల వరకు తిరుప్పావై సేవాకాలం, 108 మంది మహిళలతో కుంకుమార్చన నిర్వహించారు. మధ్యాహ్నం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు గోదారంగనాయకుల కళ్యాణంతో ధనుర్మాస ఉత్సవాల పరిసమాప్తి అయ్యాయి. ధనుర్మాసం చివరి రోజు సందర్భంగా అనేక మంది భక్తులు రంగనాయకుల, గోదాదేవీలను దర్శించుకున్నారు. అదేవిధంగా మధ్యాహ్నం సుమారు 500ల మంది భక్తులకు శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## 15వ యూసుఫ్ కప్ ట్రోఫీలు ఆవిష్కరణ

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ యూత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 15వ యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నటువంటి నేపథ్యంలో టోర్నీ ట్రోఫీలను శనివారం ఆవిష్కరించారు. ప్రముఖ వ్యాపారవేత్త ట్రోఫీ స్పాన్సర్స్ డేగల రాజుయాదవ్ ట్రోఫీలను ఆవిష్కరించి కమిటీకి





అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ .. గత 15 సంవత్సరాలుగా అద్భుతమైన ట్రోఫీలు అందిస్తూ ఈ టోర్నమెంట్‌కి ఒక వన్నె తెచ్చి మమ్మల్ని ఉత్సాహపరిచినటువంటి డేగల రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మహ్మద్ సోహెల్‌పాషా, గోనెల సర్వేశ్వరరావు, భజన సతీష్, అబ్దుల్‌సలీం, సారథి, సత్తిపండు, పాత్రికేయులు మల్లారెడ్డి, దుద్దుకూరి రామకృష్ణ, హరీష్‌యాదవ్, గొడపర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మొదటి మ్యాచ్‌లో సంతోష్ లెవెల్ లక్ష్మీపురం జట్టుపై గియస్ 11 బూర్గంపహాడ్ విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో మణుగూరు జట్టుపై పండు స్ట్రైకెర్స్ కొత్తగూడెం విజయం సాధించింది. నాలుగవ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన అక్బర్ 11 కుక్కునూరు జట్టు నిర్ణీత ఓవర్లకు గాను 6 వికెట్ నష్టపోయి 89 పరుగులు చేసింది. 90 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ చేసిన బ్లూ క్యాప్స్ భద్రాచలం జట్టు నిర్ణీత ఓవర్ గాను 95 పరుగులు చేసి విజయం సాధించింది.

## బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ విజయవంతం చేయండి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని దుమ్ముగూడెం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. లక్ష్మీనగరం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యకార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అన్నె సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని,





ఐటీ పరిశ్రమలు, వ్యవసాయం, సంక్షేమ పథకాలు, తదితర రంగాలలో దేశంలో అగ్రగామిగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ అభివృద్ధి పథకాలు దేశమంతటా అమలు చేయాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీగా రూపొందిందని బిఆర్ఎస్ పార్టీగా అవతరించిన తరువాత మొట్టమొదటి సారిగా ఖమ్మంలో నిర్వహించే ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు, తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, ఆ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, ఎంపీటీసీలు తెల్లం భీమరాజు, సోడె తిరుపతిరావు, సర్పంచ్‌లు మట్టా వెంకటేశ్వరరావు, జోడె జ్యోతి, కే.వెంకటేశ్వర్లు, భూక్యా చందు, సరియం సీతారాం, సొసైటీ డైరెక్టర్ బొల్లి వెంకటరావు, నాయకులు కణితి లక్ష్మణ్, జుంజురి జైసింహా, దామెర్ల శ్రీనివాసరావు, తోట రమేష్, మదుకూరి సంకీర్తి, భూపతి, సీతయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## చిన్నఅరుణాచల క్షేత్ర ప్రసిద్ధిపై కరపత్రాలు పంపిణీ

**-పాదయాత్రతో కరపత్రాలు పంపిణీ చేసిన శివనాగస్వామి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో వెలసి ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్నఅరుణాచల క్షేత్ర ప్రసిద్ధి మహిమలపై ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి పాదయాత్ర చేస్తూ కరపత్రాల పంపిణీ చేశారు. గత మూడు రోజులుగా జిల్లాలోని వివిధ ప్రాంతాలైన కొత్తగూడెం, నవభారత్, పాల్వంచ, పెద్దమ్మతల్లి గుడి, ఎంపీ బంజారా, బూర్గంపహాడ్, సారపాక, భద్రాచలం తదితర గ్రామాలలో తిరిగి చిన్న అరుణాచల క్షేత్ర విశిష్టతపై కరపత్రాలు పంచుతూ ప్రజలకు వివరించారు. భారతదేశంలో వివిధ ప్రాంతాలలో ఉన్న అరుణాచలేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రతిష్టించిన శివలింగాలను నర్సాపురం గ్రామంలో చిన్నఅరుణాచలం క్షేత్రంలో ప్రతిష్టించి



అరుణాచలేశ్వర స్వామివారికి అందుతున్న పూజా కార్యక్రమాలపై భక్తులకు వివరించారు. ప్రతి ఒక్కరూ చిన్న అరుణాచల క్షేత్రాన్ని దర్శించుకుని అరుణాచలేశ్వర స్వామి వారి ఆశీస్సులు పొందాలని భక్తులకు విన్నవించారు. ఆయన వెంట చిన్నఅరుణాచల దేవస్థాన బృందం పాల్గొన్నారు.



# జాతరో జాతరా ఐనవోలు మల్లన్న జాతరో

__ఐనవోలు,జనవరి14,ప్రభాతవార్త__

తెలంగాణలో జానపదుల జాతరగా పేరుగాంచిన ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి జాతర జోరందుకుంది.భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ప్రత్యేక పూజలుజరగగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఆలయం ప్రాంగణ మంతా భక్తజనంతో కిక్కిరిసింది.ఐలోని మల్లన్న దండాలో...మమ్మేలు మాస్వామి...సల్లంగా సూడు...కోరిన కోర్కెలు తీరితే కోడెను కడుతా ం..గండాలు తీరితే గండా దీపం పెడుతాం..పంటలు పండితే పట్నాలు వేస్తాం...పిల్ల జెల్లా సల్లంగుంటే శేవలు తీస్తాం..అంటు భక్తకోటి ప్రణమిల్లుతున్నది. ఆలయ పరిసరాలలో శివనామస్మరణతో శివసత్తుల పూనకాలు...డప్పుచప్పుళ్లు..డమరుక నాదాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది.శివసత్తుల విన్యాసాలు,నృత్యాలు అలరించాయి.భక్తులు బోనాలు చేసి ఎల్లమ్మ తల్లికి,మల్లికార్జునస్వామికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించారు.ఒగ్గు పూజారులు పట్నాలు వేసి మల్లన్నను స్తుతించారు.బోనాలపై దీపాలు వెలుగించి భక్తిపార్వశంతో శివతాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు.భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు.స్వామివారి దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది.ఆలయ ఆవరణంలో గుర్రపుబండి అందరినీ ఆకుట్టుకుంది.

**మల్లన్నస్వామికి ప్రత్యేక పూజలు...**

మల్లికార్జునస్వామి ఆలయంలో భోగి ఉత్సవ పూజలను అర ్చకులు ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు అర్చకులు పాతర్లపాటి ం ్ వీ ం ద ్ ం ్ , శ్రీనివాస్,మధుకర్‌శర్మ,నరేష్‌శర్మఆధ్వర్యంలో విఘ్నేశ్వరపూజ,పుణ్యాహవాచనము,మహాన్యాపూర్వక,ఏకాదశ రుద్రాభిషేకము,మహానివేదన నీరాజన మంత్రపుష్పము జరగగా స్వామివారికి,దేవేరులకు పట్టు వస్త్రాలు ధరింపజేసి ఆభరణాలతో అలంకరించారు.స్వామివారి రథంలో ఉత్సవ మూర్తులను ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తుండగా భక్తులు పోటీ పడి లాగారు. కాగాస్వామివారిని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, నన్నపునేని నరేందర్,అరూరి రమేష్,మేయర్ గుండు సుధారాణి రాజశేఖర్,జడ్పీ చైర్మన్ సుధీర్‌బాబు,డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు,రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న,వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి,మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి,కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావులు దర్శించుకోగా ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు, అర్చకులు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి పూజలు చేయించారు. స్వామివారిని దర్శించుకున్నాక తీర్థప్రసాదాలు అందజేసి శేషవస్త్రాలతో సత్కరించారు.కాగా నేడు మ కర సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించను న్నారు.రాత్రి స్వామివారి రథోత్సవం జరుగుతుందని ఆలయ ఈవో తెలిపారు. ప్రభబండ్ల ప్రదక్షిణ ఉంటుందని తెలిపారు. సంక్రాంతి పర్వదినంతో వేలాది మంది భక్తులు తరలిరానున్నారు. గత పాలకులు ఆలయాన్ని పట్టించుకోలేదు....మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుస్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్న అప్పటి సీఎంలు ఎవ్వరూ కూడా ఐలోని ఆలయ అభివృద్ధి పట్ల దృష్టి పెట్టాలేదన్నారు.ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కొంతసీడీఎఫ్ నిధులతో రోడ్లు పూర్తి చేశానన్నారు.సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆలయానికి ఎక్కువ నిధులు వెచ్చించి అభివృద్ధి పర్చడం జరిగిందన్నారు.మల్లన్న దర్శనానికి వస్తున్న భక్తులను ఆశీర్వదించామని,సీఎం కేసీఆర్ నాయకత్వంలో సంక్షేమ ఫలాలు మరింత సమర్ధవంతంగా అమలు కావాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.పురాతన ఆలయాలకు పెద్దపీట....ఎమ్మెల్యే అరూరి రమేష్‌రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ పురాతనమైన ఆలయాలకు పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.సమైక్య పాలనలో ఆలయాలు అభివృద్ధికినోచుకోలేదని విమర్శిం చారు. సీఎం నేతృత్వంలో మల్లన్న ఆలయాన్ని అభివృద్ధి పర్చడం జరిగిందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సకల సౌకర్యాలుకల్పించడం జరిగిందన్నారు. అందరి సహకారంతో జాతరను విజయవంతం చేస్తామ న్నారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంపుల మోహన్,మండల రైతుబంధు సమితి కో-ఆర్డినేటర్ మజ్జిగ జైపాల్,మండల పార్టీ అధ్యక్షులు పోలేపల్లి శంకర్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి బుర్ర రాజశేఖర్,సొసైటీ చైర్మన్లు తక్కలపల్లి చందర్‌రావు,దోపతి జైపాల్‌రెడ్డి,మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంషావలీ,సర్పంచ్‌లు జన్ను కుమారస్వామి,కత్తి దేవేందర్,బోయినపల్లి శ్రీనివాస్‌రావు,ఎంపీటీసీలు కొత్తూరి కల్పన మధుకర్,తాటికాయల రమేష్,ఉప సర్పంచ్ అడ్డగుడి సతీష్,నాయకులు పల్లకొండ సురేష్, దుప్పెల్లి కొమురయ్య,మరుపట్ల నరేష్,సింగారపు

# కోటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గోదాదేవి కళ్యాణం

**-అధిక సంఖ్యలో**

**పాల్గొన్న భక్తజనం**

**-సిరికొండ దంపతులచే**


**అన్నదాన కార్యక్రమం**



__రేగొండ, జనవరి 14, ప్రభాతవార్త__

భోగి, మకర సంక్రాంతి సందర్భంగా ఆలయంలో గోదాదేవి సేవలు శనివారం ఉ:ప్రబంధ అధ్యయం తదుపరి పరమపదోత్సవం, అర్చనలు, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి మొక్కుబడి సేవలు, వాహన పూజలు జరిగినట్లు తెలిపారు. నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో గూడపల్లె గ్రామానికి చెందిన సిరికొండ మంజుల-రామారావు వారి కుటుంబంచే మహ అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో, ఈఓ బిల్ల శ్రీనివాస్, ఆలయ చైర్మన్ మాదాడి అనిత-కరుణాకర్ రెడ్డి, ధర్మకర్తలు గైని కుమారస్వామి, మోతే రాజేశ్వర్ రావు, నిమ్మల భుజంగరావు, సర్పంచ్ పబ్బ శ్రీనివాస్ గౌడ్, ఎంపిటీసీ ఎర్రబెల్లి రవీందర్ రావు, పబ్బ ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణం



__భూపాలపల్లి, జనవరి 14, ప్రభాతవార్త__

భూపాలపల్లి పట్టణంలోని సుభాస్‌కాలనీ శ్రీ కోదండ రామాలయంలో శ్రీ గోదాదేవి రంగనాథుల కళ్యాణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జిఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరి, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు గండ్ర గౌతంరెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. మంజూర్‌నగర్ వద్ద నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వాములు కావాలని కోరారు. గోదాదేవి రంగనాథుల కళ్యాణం అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఘనంగా యువజన వారోత్సవాలు

__ఎర్రుపాలెం, జనవరి 14, ప్రభాతవార్త :__

మండల పరిధిలోని బంజర గ్రామంలో యువజన వారోత్సవాలను ఘనంగా శనివారం నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్ర ఖమ్మం వారి సహకారంతో కిడ్లి రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో యువతకు వకృత్వ పాటలు, డ్యాన్స్ పోటీలు శనివారం నిర్వహించారు. ముందుగా వివేకానందుని పటానికి పూలమాలలతో అలంకరించి పోటీలను సర్పంచ్ బాణావత్ రంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అధ్యక్షురాలు వి అనూష మాట్లాడుతూ.... ప్రతి ఒక్క యువత వివేకానందుని బోధనలను పాటిస్తూ అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సాయంత్రం గ్రామంలో రంగవల్లుల పోటీలు నిర్వహించి గెలుపొందిన యువతకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ సుమంత్, గ్రామ పెద్దలు చంద్రు, రంగ, గోపి, కోటయ్య, వెంకసొసైటీ సభ్యులు రమేష్, పుల్లారెడ్డి, కృష్ణారెడ్డి, రవినాయక్, దేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 67వ ర్త్రాషస్థాయి జూనియర్ బాల బాలికల బాల్ బ్యాట్మెంటన్ క్రీడలు



__బోనకల్, జనవరి 14, ప్రభాతవార్త :__

67వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలబాలికల బాల్ బ్యాట్మెంటన్ క్రీడలు ఈ నెల 13,14వ తేదీలలో బోనకల్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల విభాగంలో ఖమ్మం జిల్లా జట్టు మొదటి స్థానంలో నిలిచింది. బాలుర భాగంలో నిజామాబాద్ జిల్లా స్థాయి జట్టు మొదటి స్థానంలో నిలిచింది. బాలుర భాగంలో నిజామాబాద్ జిల్లా జట్టు మొదటి స్థానం సాధించారు. వీరికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులు పోట్ల రామకృష్ణారావుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ క్రీడలు కోచ్ అమరేసి లింగయ్య పర్యవేక్షణలో నిర్వహించారు.

## వైభవంగా గోదాదేవి కళ్యాణం



__జ మహబూబాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:__

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రామ మందిరంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి డా॥ సీతామహాలక్ష్మితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను ఆలయ అర్చకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జెడ్పీటీసీలు, చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, బిఆర్ఎస్ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.




# పర్వతారోహకుడు యశ్వంత్ నాయక్‌కు సన్మానం



__పాల్వంచ, జనవరి 14 - ప్రభాతవార్త:__ శిఖరాలు చిన్నబోయేలా యూరప్ లోనే అత్యంత ఎత్తైన మౌంట్ ఎల్బ్రస్ పర్వతం (రష్యా), జమ్మూ, హిమాచల్ ప్రదేశ్ శిఖరాలు అదిరోహించిన భూక్యా యశ్వంత్ నాయక్ పాల్వంచ విచ్చేసిన సందర్భంగా రమేష్‌రాథోడ్ ఆహ్వానం మేరకు పాల్వంచ కేటీపీఎస్ గిరిజన ఉద్యోగుల భవనంలో వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యశ్వంత్ నాయక్ మాట్లాడుతూ జీవితంలో లక్ష్యాలు ఉండాలని, వాటి కోసం కఠినంగా శ్రమించాలని పేర్కొన్నారు. వరల్డ్ రికార్డు కోసం శిక్షణ తీసుకొని ప్రపంచ వ్యాప్తంగా పుట్టిన ఊరు, కన్న తల్లిదండ్రుల ప్రఖ్యాత తీసుకురావాలని అన్నారు. అదే విధంగా కేటీపీఎస్ గిరిజన ఫోర్‌మెన్ నూతన కమిటీ జెన్కో అధ్యక్షుడిగా ఎన్నికైన ఆంగోత్ రాందాస్, సెక్రటరీ మాలోత్ నాగేశ్వరరావు, నునావత్ కేసులాల్, రమేష్ మాలోత్‌లను సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలోబానోత్ ప్రవీణ్, దారావత్ దుర్గాప్రసాద్, వీరు నాయక్, తేజావత్ రాందాస్, మంగీలాల్, మోహన్, బాలకృష్ణ, ప్రియాంక, గీత, జాటోత్ రవి, బోడ బన్సీలాల్, మోహన్‌బాబు, గుగులోత్ భద్రు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోదాదేవి కల్యాణం

__చంద్రుగొండ, జనవరి 14 - ప్రభాతవార్త:__



చంద్రుగొండలోని వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణం నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని భోగి రోజైన శనివారం గోదాదేవి, రంగనాథుల కల్యాణం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు జోడెం వెంకన్న శాస్త్రీ ఆధ్వర్యంలో భాస్కరశర్మ, ఆంజనేయ శాస్త్రులు గోదాదేవి అమ్మవారి కల్యాణాన్ని సంప్రదాయ రీతిలో జరిపించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని గోదాదేవి, రంగనాథుల కల్యాణం జరిపించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఎన్నికల నాటికి హామీలు నెరవేర్చాలి

**- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కాసాని ఐలయ్య**

__చంద్రుగొండ, జనవరి 14 - ప్రభాతవార్త:__



కాలయాపన చేయకుండా ఎన్నికల నాటికి హామీలు నెరవేర్చాలని అశ్వారావుపేట నియోజకవర్గంలో కేంద్రీకిస్తున్నామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కాసాని ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాముడు వెంకటాచారీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ గత హామీలను వచ్చే ఎన్నికల నాటికి ఐలయ్య డిమాండ్ చేశారు. ఆ్యంకులో డీడీ తీసిన గొర్రె కాపరులకు వందశాతం సబ్సిడీతో నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వ తరహాలో 14 రకాల వస్తువులను రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందించాలని కోరారు. ఈ సమావేశంలో కొండపల్లి శ్రీధర్, ఐలూరి రామిరెడ్డి, పెద్దిన్ని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రాయి రాజా, మిర్యాల మోహన్‌రావులు పాల్గొన్నారు.

## చంద్రా నరసింహారావుకు సన్మానం

__పాల్వంచ, జనవరి 14 - ప్రభాతవార్త:__ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన టీయూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర మహాసభలు, ఇండియన్ జర్నలిస్టు యూనియన్ 10వ ప్లీనరీలో ఐజేయూ కమిటీ సభ్యులుగా పాల్వంచకు చెందిన సీనియర్ జర్నలిస్టు చంద్ర నరసింహారావును తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ బీటీపీఎస్ రీజియన్ కమిటీ శనివారం శాలువతో సన్మానించారు. మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో వెల్దండి ప్రసాద్, రాజమనోహర్, ఐతం రాజు, వెంకటేశ్వర్లు, సుభాని, అనీల్‌కుమార్, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరాలపై ఆగని దాడులు

**- ఐదుగురిని అదుపులోకి తీసుకున్న ఎస్సై**

__చంద్రుగొండ, జనవరి 14 - ప్రభాతవార్త:__



చంద్రుగొండ మండలంలో పేకాట స్థావరాలపై స్థానిక ఎస్సై విజయలక్ష్మీ దాడులు నిర్వహించి శనివారం కూడా మరో ఐదుగురిని పెట్టుకొని కేసులు నమోదు చేశారు. చంద్రుగొండ మండలం గుర్రాయిగూడెం గ్రామ శివారు పత్తి చేనులో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు ఎస్సై తమ సిబ్బందితో దాడులు నిర్వహించి 3100, ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని స్టేషన్ తరలించి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయలక్ష్మీ చెప్పారు. సంక్రాంతి పండుగ కావడంతో పట్టణాల్లో ఉన్న వారంతా తమ సొంత గ్రామాలకు చేరుకొని కోడిపందాలు, పేకాట ఆడుతున్నట్లు తెలుస్తుందని, ఏది ఏమైనా గత మూడు రోజుల నుంచి మండలంలోని విస్తృతంగా దాడులు నిర్వహించి పలువురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలుస్తుంది.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

__జూలూరుపాడు, జనవరి 14 - ప్రభాతవార్త:__



ఎస్ఎఫ్ఐ డబ్ల్యూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. మండలంలోని మాచినేనిపేట తండాలో జరిగిన ముగ్గుల, ఆటల పోటీల్లో బహుమతులు ప్రధానోత్సవంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రా నరేంద్రకుమార్ మాట్లాడుతూ... తెలుగు ప్రజలు సంప్రదాయ బద్ధంగా జరుపుకునే సంక్రాంతి పండుగ కులాలకు మతాలకు అతీతంగా జరుపుకోవాలని అన్నారు. గుండెపిన్ని వెంకటేశ్వర్లు, షేక్ నాగుల్‌మీరా, చింతా స్వరాజ్‌రావు, ధనలక్ష్మీ, లలిత పాల్గొన్నారు.

## శివాలయంలో భోగి వేడుకలు

__పాల్వంచ, జనవరి 14 - ప్రభాతవార్త:__



మున్సిపాలిటీ పరిధిలోని రాతిచెరువు కట్టపై ఉన్న శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయంలో భోగి వేడుకలు జరిగాయి. ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొని భోగి మంటలు వెలిగించారు. భోగిమంటలపు పూజలు చేశారు.

## కార్మికుల సమస్యల పరిష్కారంలో బీఎంఎస్ పెద్దన్నపాత్ర

__కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:__



కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో బీఎంఎస్ పెద్దన్నపాత్ర పోషిస్తోందని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్‌లు అన్నారు. రుద్రంపూర్ సీహెచ్‌పీలో బీఎంఎస్ గేట్ మీటింగ్‌ను నిర్వహించి మాట్లాడారు. జేబీసీసీఐ 11వ వేతన ఒప్పందం, 19 శాతం మినిమం గ్యారెంటెడ్ బెనిఫిట్ సాధించడంలో భారతీయ మజ్దూర్ సంఘ్, జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జి జేబీసీసీ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి కీలకపాత్ర పోషించారని అన్నారు. మెరుగైన వేతనం సాధించడానికి మొదటి నుంచి దేశవ్యాప్తంగా కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం న్యాయం ధర్మం కోసం జాతీయ కార్మిక సంఘంగా కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ సమావేశంలో మొగిలిపాక రవి, ఇనుపనూరి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కాదాసి కుమారస్వామి, మొగిలిపాక నర్సింగరావు, కృష్ణ, మాదాసు రవీందర్, ఆకుల హరిణ్, గాజుల వెంకటస్వామి, ఈదునూరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడిగా భట్టు అరుణ్

__లక్ష్మీదేవిపల్లి, జనవరి 14 - ప్రభాతవార్త:__ ఏజెన్సీ పరిరక్షణ కమిటీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడిగా ఎదురుగడ్డ గ్రామానికి చెందిన భట్టు అరుణ్‌నాయక్‌ను మండల అధ్యక్షుడుగా ప్రకటిస్తూ ఆసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లాల్‌సింగ్‌నాయక్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పూర్తిగా అమాయక గిరిజనులు నివసిస్తున్న అటువంటి ఏజెన్సీ ప్రాంతమని అట్టి ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అనేక కార్యకలాపాలు జరుగుతున్నాయని, ఏజెన్సీలో ఉన్నటువంటి గిరిజనుల హక్కులు కాలరాస్తున్న వారిపై, జిల్లాలో ఏజెన్సీ చట్టాన్ని పకడ్బందీగా అమలు అమయ్యేలా దశల వారీగా కార్యక్రమాలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారని అన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షుడు మాలోత్ అశోక్ బాబు, భూక్యా రవినాయక్, మాలోత్ శివ, వేణుగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలి రావాలి

**- ఎమ్మెల్సీ బస్వరాజు, ఎమ్మెల్యే వనమా**

**పాల్వంచ, జనవరి 14 - ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు భారీ ఎత్తున ప్రజలు తరలి రావాలని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులు అన్నారు. ఛలో ఖమ్మం 18వ తేదీన బీఆర్‌ఎస్ పార్టీ బహిరంగ సభకు జన సమీకరణపై ముఖ్య నాయకులు, కార్యకర్తలతో శనివారం పాల్వంచలోని ఎమ్మెల్యే నివాసంలో సమావేశం నిర్వహజంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఖమ్మం బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలి రావాలని, ప్రతీ గ్రామంలో, వార్డులో ప్రచారం చేయాలని, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు బహిరంగ సభ విజయవంతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల



చంద్రశేఖర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కిలారి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ భూక్యా సోనా, నాయకులు ఎంఏ రజాక్, కాసుల వెంకట్, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, పెద్దమ్మగుడి చైర్మన్ మహిపతి రామలింగం, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు,చ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, డైరెక్టర్లు, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, ఉమర్, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామమూర్తి, రైతుసమన్వయ సమితి సభ్యులు భాగం మోహన్‌రావు, దిశా కమిటీ మెంబర్ పరంజ్యోతిరావు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## జిల్లా ప్రజలకు కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు

**కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:**



జిల్లా ప్రజలకు కలెక్టర్ అనుదీప్ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, ఆనందోత్సాహాలతో, పాడిపంటలతో సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని, ప్రతీ కుటుంబం ఆర్థిక ప్రగతి సాధించి అభివృద్ధి సాధించాలని, అభివృద్ధిలో మన జిల్లా ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

## రేపు కొత్త కలెక్టరేట్‌లో ప్రజావాణి

**కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:**
ఈ నెల 16వ తేదీన సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నూతన కలెక్టరేట్ ఐడీవోసీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు డీఆర్వో అశోక్ చక్రవర్తి అన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు కార్యాలయాలు ఐడీవోసీలో ఒకే ప్రాంగణంలో ఉన్నందున పాలనా యంత్రాంగం నూతన కలెక్టరేట్‌లో అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు. పాత జిల్లా అధికారుల కార్యాలయాలు ఐడీవోసీకి మారినందున పాత కార్యాలయాల్లో అందుబాటులో ఉండరని, ప్రజలు గమనించారని అన్నారు. ప్రజలు వారి ఫిర్యాదుకు సంబంధించిన అంశంపై లిఖిత పూర్వకంగా అందజేయాలని అన్నారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన సూచించారు.

# ప్రజాస్వామ్య పద్ధతిలోనే దేశం నడవాలి

**- బీజేపీ వ్యతిరేక శక్తులవైపు ప్రజలో ఆకర్షితులవుతున్నారు**

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:**
రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోరాదని ఉప రాష్ట్రపతి జగదీష్ దన్కర్ వ్యాఖ్యానించడం దేశంలో అధ్యక్ష తరహా పాలనకు సంకేతమని, రాజ్యాంగంపై ప్రమాణం చేసి పదవీ ఎక్కిన జగదీష్ ధన్కర్ అదే రాజ్యాంగాన్ని ధిక్కరిస్తూ వ్యాఖ్యలు చేయడం తగదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన



మాట్లాడుతూ... రాజ్యాంగ వ్యవస్థలపై విధ్వంసానికి పాల్పడుతూ ఎనిమిదేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన పాలన సాగిస్తోందని, అందుకు ఉదాహరణే జగదీస్ ధన్కర్ వ్యాఖ్యలని, రాజ్యాంగాన్ని కాపాడాల్సిన వ్యక్తే రాజ్యాంగ మౌళిక స్వరూపాన్ని విచ్ఛిన్నం చేసే చర్యలకు పూనుకోవడం దారుణమని, ఇది అంతిమంగా రాష్ట్రపతి పాలనకు, అధ్యక్ష తరహా పాలనకు దారితీసే పరిస్థితులకు తెరలేపారన్నారు. ప్రజలు బీజేపీ వ్యతిరేక శక్తులవైపు మొగ్గు చూపుతున్నారని ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే బీఆర్‌ఎస్ సభకు కమ్యూనిస్టు పార్టీలను ఆహ్వానించారని, బీజేపీకి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ బలమైన గొంతు వినిపిస్తుందని అన్నారు. సాబీర్‌పాషా, బందెల నర్సయ్య, వై.శ్రీనివాస్‌రెడ్డి, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్యలు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార సాధనే లక్ష్యం

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:**



బహుజన రాజ్యాధికార సాధనే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. పట్టణ పరిధిలోని 1వ వార్డు బూడిదగడ్డ బస్తీలో ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. బీఎస్పీ పార్టీకి పట్టణ, గ్రామస్థాయిలో మంచి ఆదరణ లభిస్తోందని అన్నారు. యువకులు, మహిళలు, సీనియర్ సిటిజన్లు కూడా మద్దతు తెలుపుతున్నారన్నారు. ఇతర పార్టీలోని యువకులు సైతం బీఎస్పీ వైపు చూస్తున్నారని అన్నారు. కొత్తగూడెం పట్టణంలో పదివేల సభ్యత్వాలు నమోదు లక్ష్యంగా పెట్టుకున్నామని, రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం ఉండేలా ప్రతీ ఒక్కరూ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్, మాలోత్ రవినాయక్, వంగా రవిశంకర్, అల్లకొండ శరత్‌లు పాల్గొన్నారు.



# ముగిసిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

**-విన్నర్‌గా పాత గంగారం జట్టు**

**-రన్నర్‌గా కొత్త జిన్నెలగూడెం**

**ములకలపల్లి, జనవరి 14 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని పాత గంగారంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. సోయం గంగులు, కొమరం భీం జ్ఞాపకార్థంగా నిర్వహించిన ఈ టోర్నమెంట్ రెండు రోజులు సాగింది. వాలీబాల్ టోర్నమెంట్‌లో ప్రథమ బహుమతి



పాతగంగారం జట్టుకు, రెండవ బహుమతి కొత్త జిన్నెలగూడెం జట్టు కైవసం చేసుకుంది.



మూడు, నాలుగు బహుమతులు ముత్యాలం పాడు, తిమ్మంపేట జట్లు దక్కించుకున్నాయి. సర్పంచ్ వాడే లక్ష్మి, ఎంపీటీసీ మడకం విజయ, వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షుడు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. తొలుత కొమరం భీం, సోయం గంగులు చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. మొదటి బహుమతి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు స్పాన్సర్ చేయగా దీనిని సర్పంచ్ వాడే లక్ష్మి, బీఆర్‌ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు తాటి ప్రవీణ్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచన్నగూడెం సర్పంచ్ కొర్సా గణపతి, పోతుగంటి లక్ష్మణ్,కందుకూరి రాంబాబు, సోయం కృష్ణ,వాడె వీరస్వామి,గాదెగోని వెంకటేష్‌గౌడ్, తాటి రమణబాబు, పామర్తి గోపి, వాడే శేషగిరి,టోర్నమెంట్ నిర్వహకులు ఇర్పా ప్రసాద్, ఎడమ రమేష్, కోంద్రు వీరభద్రం, ఇర్పా రవి,కోంద్రు రవి కమీటి సభ్యులు, క్రీడాకారులు,క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి వేడుకలు

**రేపు మకర సంక్రాంతి**

**భోగ భగ్యాల భోగి..కమనీయ పండుగ కనుమ**

**గ్రామాల్లో మొదలైన పండుగ సందడి**

**పతంగులు,పిండి వంటలతో బిజీబిజీ**



**కరకగూడెం,ప్రభాతవార్త:**

హిందువులంతా అత్యంత ప్రీతిపాత్రంగా ఆచరించే పండుగల్లో సంక్రాంతి ప్రముఖ స్థానం సంపాదించుకున్నది.ఇది పుష్యమాసంలో సూర్యడు 'మకరరాశి'లో ప్రవేశించిన పుణ్యదినం.ఈ సంక్రాంతిలో 'సం'అంటే మిక్కిలి అని,'క్రాంతి' అంటే అభ్యుదయం.మంచి అభ్యుదయాన్ని ఇచ్చు క్రాంతి కనుక దీనిని 'సంక్రాంతి'అంటారు.తెలుగువారికి అత్యంత ప్రియమైన పండుగలు.వరుసగా మూడు రోజులు వచ్చే పండుగలు ఇవే!ముఖ్యంగా 'సంక్రాంతి' అని పిలుచుకుంటాం. ముఖ్యంగా పంట చేతికొచ్చిన ఆనందంలో రైతులు ఈ పండుగ జరుపుకుంటారు.కల్లాల నుంచి ఎద్దుల బండిలో ధాన్యం బస్తాలు వస్తూంటాయి.ఈ పండుగ వస్తుందంటే పిండి వంటలలో ముఖ్యంగా అరిసెలు,చక్రాలతో అందరి ఇల్లు ఘుమఘుమలాడుతూ ఉంటాయి.అక్ష్మీదేవిని తమ ఇంటికి ఆహ్వానిస్తూ వాకిళ్ల శుభ్రం చేయటం,వరిపిండితో ముగ్గులు వేసి,రంగులతో అలంకరించి,వాటి మధ్యలోఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను పెట్టి పువ్వులతో అలంకరిస్తారు. సంక్రాంతి సందర్భంగా హరిని కీర్తించే భక్తులకు సాక్ష్యాత్తు శ్రీకృష్ణుడే హరిదాసు రూపంలో వస్తాడని నమ్మకం.గంగిరెద్దులను ఆడించే గంగిరెద్దులవారు చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ డోలు,సన్నాయి రాగాలకు అనుగునంగా వీటిచేత నృత్యాలు చేయించడం చూడటానికి రమణీయంగా ఉంటాయి.ఈ నెల 14న భోగితో ప్రారంభమైన 15న మకరసంక్రాంతి 16న కనుమ పండుగతో ముగుస్తున్నందున గ్రామీణ ప్రాంతాలకు ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రజలు చేరుకోవటంతో పండుగ వాతావరణం నెలకొంది.



**మెదటి రోజు భోగి..**

ఉదాయాన్నే లేచి ఇంటి ముందు ముగ్గులు వేస్తారు.ముగ్గుల మద్యలో 'గొబ్బెమ్మ'లను ఉంచుతారు.వీధుల్లో 'భోగిమంటలు' వేస్తారు.అప్పటి నుంచే ఇంతకంటే మరింత వేడితో ఉత్తరాయణ సూర్యుడు రాబోతున్నాడని భోగిమంట సంకేతం.దక్షణాయనంలో నిద్రబద్దకంతో సహా దగ్ధం చేయాలనే సంకేతంతో చికటిలోనే భోగిమంటలు వేస్తారు.సాయంత్రం చిన్న పిల్లలకు భోగిపళ్లు పోసి పేరంటం నిర్వహిస్తారు.

**రెండోరోజు సంక్రాంతి..**

అన్ని పండుగలు తిథి ప్రకారం తేదీ మార్పులతో వస్తూ ఉంటాయి,కానీ,సంక్రాంతి మాత్రం ప్రతియేడాది జనవరి 14 లేదా 15 తేదీల్లో రావటం గమనార్హం,ఈ రోజు సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడు.సూర్యుడు ప్రతి నెలా ఒక రాశి నుంచి మరో రాశిలోకి మారుతుంటాడు.మేషాది ద్వాదశి రాశుల్లోకి అంటే పూర్వరాశిలోకి నుంచి ఉత్తర రాశిలోకి మారుతుంటాడు.అలా సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించటమే మకర సంక్రాంతి.తెలుగు ప్రజలు సంక్రాంతి అని పిలుచుకుంటే,ఇతర రాష్ట్రాల్లో వేరే విదంగా పిలుస్తారు.ఈ పర్వదినాన్ని పంటలన్నీ ఇంటికి చేరి,రైతులు తమ ఆర్నేళ్ల కష్టాన్ని మరిచపోవటానికి ఆడపడుచుల్ని.అల్లుళ్లని ఆహ్వానించి,సుఖః సంతోషాలతో జరుపుకునే పెద్దపండుగ సక్రాంతి.

**మూడోరోజు కనుము..**

కనుమనే పశువుల పండుగ అంటారు.తమ చేతికొచ్చిన పంటను తామే కాకుండా పశువులు,పక్షులు పాలుపంచుకోవాలని పిట్టల కోసం ధాన్యపు కుంకులు ఇంటి గుమ్మాలకు కడతారు,పల్లెల్లో పశువులే గొప్ప సంపద.అవి ఆనందంగా ఉంటే రైతుకు ఉత్సాహం పంటల్లో వీటి పాత్ర ఎంతో ఉంటుంది.వాటిని ప్రేమగా చూసుకునే రోజుగా కనుమగా భావిస్తారు.గొబ్బెమ్మల పూజ,చిన్న పిల్లలు గాలిపటాలు ఎగుర వేస్తుండటం, గంగిరెద్దుల హడావిడి,హరిదాసుల రాక,బంతిపూల తోరణాలు,ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తాయి.

**కళకళలాడుతున్న పల్లెలు**

మూడు రోజుల పాటు జరుపుకునే సంక్రాంతి పండుగ సందర్భంగా పట్నం నుంచి ప్రజలు గ్రామాలకు చేరుకుంటారు. నిత్యం పనులు చేసుకుంటూ హడావిడిగా కనిపించే వారంతా గ్రామాలకు చేరుకోవడంతో పల్లెల్లో సంక్రాంతి సందడి నెలకుంటుంది. ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలకు సెలవులను ప్రకటించటంతో విద్యార్థులు, ఉద్యోగులు, పట్నం వలస వెళ్లిన వారు పెద్ద ఎత్తున పల్లెలకు పయనమవుతారు.చిన్న పిల్లలు గ్రామాల్లో గాలి పటాలను ఎగురవేస్తుండటంతో పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొటుంది.గ్రామాల్లో పెద్ద ఎత్తున క్రీడా పోటీలు ప్రారంభమవుతాయి.

# ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

**- ఎమ్మెల్సీ బస్వరాజు, ఎమ్మెల్యే వనమా**

**పాల్వంచ, జనవరి 14 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు భారీ ఎత్తున ప్రజలు తరలి రావాలని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యు, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులు అన్నారు. ఛలో ఖమ్మం 18వ తేదీన బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు







జన సమీకరణపై ముఖ్య నాయకులు, కార్యకర్తలతో శనివారం పాల్వంచలోని ఎమ్మెల్యే నివాసంలో సమావేశం నిర్వహిజంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఖమ్మం బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలి రావాలని, ప్రతీ గ్రామంలో, వార్డులో ప్రచారం చేయాలని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బహిరంగ సభ విజయవంతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కిలారి నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ భూక్యా సోనా, నాయకులు ఎంఏ రజాక్, కాసుల వెంకట్, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, పెద్దమ్మగుడి చైర్మన్ మహిపతి రామలింగం, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, చ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, డైరెక్టర్లు, పాల్వంచ పట్టణ అద్యక్షుడు మంతపురి రాజుగౌడ్, మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, ఉమర్, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరాంమూర్తి, రైతుసమన్వయ సమితి సభ్యులు భాగం మోహన్‌రావు, దిశా కమిటీ మెంబర్ పరంజ్యోతిరావు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భోగి వేడుకల్లో పర్వతారోహకుడు యశ్వంత్‌నాయక్

**పాల్వంచ, జనవరి 14 - ప్రభాతవార్త:**



పాల్వంచ కాంట్రాక్టర్ కాలనీ గ్రీఎన్ ఎర్త్ సొసైటీ రమేష్ రాథోడ్ గృహంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో భాగంగా భోగి మంటలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సపావత్ బాలకృష్ణ, జిల్లా స్పోర్ట్స్ అధికారి డాక్టర్ వీరు నాయక్, తేజావత్ మోహన్ బాబు, మధుసూదన్‌రావులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి సంబురాలు

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 14 - ప్రభాతవార్త:**



మండలంలో భోగి పండుగ సంబురాలు ఘనంగా జరిగాయి. మహిళలు ఇంటి వాకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెలు పెట్టి అలంకరించారు. పిల్లలపై భోగిపండ్లు పోసి వారిని ఆశీర్వదించారు.

# దూదేకుల సంఘం సమస్యలపై వినతిపత్రం



ఖమ్మం కార్పొరేషన్, జనవరి 14, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ముస్లీం నూర్బాష్, దూదేకుల వృత్తి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సిద్దాసాహెబ్ ఆధ్వర్యంలో హోంమంత్రి మహ్మద్ అలీని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌ని కలిసి తెలంగాణ రాష్ట్రంలోని దూదేకుల సంఘ సమస్యలపై వినతిపత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలో యాక్టీవ్‌గా పనిచేసే దూదేకుల వారికి నామినేటెడ్ పదవులలో అవకాశం కలిపించాలని, కోకాపేట ఆత్మ గౌరవ భవనాల నిర్మాణం కొరకు పొజిషన్ అందించాలని, బీసీబిటూ బీసీఇ రిజర్వేషన్ గురించి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చూడాలని, ఈ నూతన సంవత్సరంలో రాష్ట్ర సంఘం నుండి కేసీఆర్‌ని కలిపించే అవకాశం అందించాలని హోంమంత్రిని ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్ష్యులు బోయినపల్లి వినోద్ కుమార్‌కి, హోంమంత్రి మహ్మద్‌అలీకి వినతిపత్రం అందించి, విన్నవించటమైనది. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సిద్దాసాహెబ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సుభాన్‌అలీ, రాష్ట్ర గౌరవాధ్యక్షులు షేక్ జానిభాయి, రాష్ట్ర నాయకులు అబ్బుల్ పాషా, సైదులు, ఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా గోదా శ్రీరంగనాధుల స్వామివారి కళ్యాణ మహోత్సవం

ఖమ్మం కార్పొరేషన్, జనవరి 14, ప్రభాతవార్త :



ఖమ్మం నగరంలో రంగనాయకుల గుట్టపై వేంచేసియున్న కరిగిరి శ్రీలక్ష్మీ రంగనాథస్వామి దేవస్థానంలో భోగి రోజున గోదా శ్రీ రంగనాథుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణ క్రతువులలో భాగంగా ముందుగా విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, యజ్ఞోపవీత ధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు సమర్పణ అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. అనంతరం మాల మార్పిడిలో భాగంగా అర్యకులు వేసిన నృత్యం భక్తులను ఆకట్టుకుంది. ఈ గోదా శ్రీ రంగనాధుల కళ్యాణ క్రతువును ఆలయ ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు పర్యవేక్షణలో బూరుగడ్డ వెంకటకృష్ణమాచార్యులు ఆచార్య, సందీప్ వేద పండితులు కళ్యాణ తంతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రుద్రగాని శ్రీదేవి, ఉపేందర్, శ్రీ రంగనాథ భక్త బృందం చైర్మన్ జూలకంటి సతీష్ కుమార్, శ్రీ రంగనాథ భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సీపీఐ సీనియర్ నాయకుడు రావులపల్లి నాగభూషణం, సుశీలమ్మ జ్ఞాపకార్థం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో అధిక సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ .. మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, గ్రామాలలో ఇటువంటి పోటీలు నిర్వహించడం వలన ప్రజల మధ్య సంబంధాలు కొనసాగుతాయని, ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు అభినందనలు తెలిపారు. గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అకోజు సునీల్‌కుమార్, బల్లా సాయికుమార్, నున్నం నర్సింహాచారి, గంగుల సత్యనారాయణరెడ్డి, రావులపల్లి పృద్వీ, నిమ్మగడ్డ శ్రీను, ఎంపీటీసీ కుంజా కనకరత్నం, పొడియం నందిని, దేగల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో ఘనంగా గోదాశ్రీకృష్ణ కళ్యాణం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయ ఆవరణలో ధనుర్మాస మహోత్సవాలలో భాగంగా గోదా శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస మహోత్సవం చివరి రోజున స్వామి వారిని విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, యోక్త్రధారణ, కంకణ ధారణ, యజ్ఞోపవేతధారణ, గోదా శ్రీకృష్ణ ప్రవరలు, మంగళాష్టకాలు, మహాసంకల్పం, జీలకర్ర బెల్లం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా వేదపండితులు నిర్వహించారు. గోదాశ్రీకృష్ణకళ్యాణాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, భార్గవాచార్యులు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఇంచార్జ్ ప్రసాద్, పర్ణశాల గ్రామస్తులు కంటెం రాము దంపతులు, ఆలయ సిబ్బంది గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితులకు ఆర్థిక చేయూత

-మానవత్వం

చాటుకున్న పద్మశాలి సంఘం



చర్ల, ప్రభాతవార్త :
నిరుపేదలకు, విద్యార్థులకు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మేమున్నామని ముందుకు వచ్చి ఆర్థిక చేయూతనందిస్తూ పలువురు మన్ననలు పొందుతున్నారు. చర్ల మండలంలోని పద్మశాలి సంఘం. శనివారం విజయకాలనీ గ్రామానికి చెందిన క్యాన్సర్ బాధితురాలు తోటమళ్ళ ప్రభావతికి రూ.50వేలు అందజేసి తమ పెద్ద మనస్సును చాటుకున్నారు. అదేవిధంగా గత వారం క్రితం తాటిగుంపుకు చెందిన గంధం సత్తిరాజు, ఆదిలక్ష్మి దంపతులకు చెందిన వరికుప్ప దగ్ధమైంది. పంట చేతికి వచ్చిన సమయంలో ప్రమాదవశాత్తు ఇలా జరగడం కుటుంబసభ్యులు తీవ్ర మనోవేదను గురయ్యారు. వారికి పద్మశాలి సేవా సంఘం తరుపున రూ.6వేల విలువ గల బియ్యం, కిరాణా, కూరగాయలు, మరియు కొంత నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో శేశెట్టి సాంబశివరావు, దొడ్డి తాతారావు, ఈర్నీ క్రిష్ణమోహన్, చింతనాగబాబు, నీలి ప్రకాష్, చింతా రామ్మోహన్, లింగమూర్తి, దొడ్డి రమణారావు, చిట్టిబోతుల వేణు,పాసిగంటి సంతోష్, దొడ్డి హరినాధవర్మ, ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

# పీఓడబ్ల్యూ, టిపీటిఎఫ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

భద్రాచలంటౌన్ ప్రభాతవార్త:
ప్రగతిశీల మహిళ సంఘం(పీఓడబ్ల్యూ), తెలంగాణ ప్రగతిశీల టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్) ఆధ్వర్యంలో సంయుక్తంగా భద్రాచలంలోని అశోక్‌నగర్ కాలనీలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. పోటీలో పలువురు మహిళలు పాల్గొన్నారు. పోటీలలో ప్రథమ బహుమతి దయానా, ద్వితీయ బహుమతి శారధ, తృతీయ బహుమతి మౌనిక గెల్చుకున్నారు. ఈ బహుమతులు పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కెచ్చెల కల్పన, టిపిటిఎఫ్ నాయకురాలు ఎస్.లక్ష్మి, డి.ఉమాదేవి, రాష్ట్ర నాయకులు ఎం.రామాచారి, జిల్లా కార్యదర్శి బి.రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి, పీఓడబ్ల్యూ నాయకులు కుమారి, రేవతి, షకీరా, రమ, రాజు, శ్రీను, శాంతక్క తదితరులు పాల్గొన్నారు.






# ఇంటింట సంక్రాంతి సంబరాలు

**-ఇళ్ల ముందు సంక్రాంతి రంగవల్లులు**

**-ఆనందోత్సాహాలతో భోగి మంటలు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి14:*

మండలంలోని ప్రజలు ఆదివారం సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకుంటున్నారు. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి శోభ





నెలకొంది. ఆయా గ్రామాల పండుగ హడావుడితో మూడు రోజులుగా సందడిగా మారాయి. ఆడపడుచుల, అల్లుళ్ళ రాకతో ఇళ్ల కళకళలాడుతూన్నాయి. ఇప్పటికే ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసేవారు, బంధువులు గ్రామాల్లోకి చేరుకున్నారు. అన్ని ఇళ్లల్లో అరిసెలు, సకినాలు, చక్రాలు అన్ని రకాల పిండివంటలు తయారు చేసే పనిలో మహిళలు బిజీ బిజీగా ఉన్నారు. ఇళ్ల ముందు అందమైన ముగ్గులు వేసేందుకు అన్ని రకాల రంగులు సిద్ధం చేసుకుంటున్నారు. మండలంలోని ప్రజలు శనివారం భోగి పండగ ఘనంగా జరుపుకున్నారు. అందమైన ముగ్గులు వేసి రంగులు నింపారు.

## బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి14:*




ఈ నెల 18న ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన భారీ బహిరంగ సభకు సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నుంచి కార్మిక వర్గం పెద్ద ఎత్తున్న తరలి వచ్చి విజయవంతం చేయాలని మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ జయశంకర్ సార్ భవన్ టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. దేశ రక్షణ కోసం ఈ నెల 18న ఖమ్మం నందు బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సభకు సింగరేణి కార్మిక వర్గం తరలి రావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బ్రాంచి నాయకులు కాపా శివాజీ, బానోతు కృష్ణ, వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, అశోక్, బుర్రా వెంకటేశ్వర్లు, అన్ని గనులు, డిపార్టుమెంట్ల ఫిట్ సెక్రటరీలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా గోదాదేవి కళ్యాణం

*అశ్వాపురం,జనవరి 14,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని నెల్లిపాక బంజరలోవున్న శ్రీదేవి-భూదేవి సమేత శ్రీ అభినవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం గోదాదేవి కళ్యాణం ఆరుగురు జంటలచే ఆలయ పూజారి పరాంకుశం కృష్ణమాచార్యులు ఘనంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని ఎంతో భక్తి శ్రద్దలతో తిలకించి తీర్థ-ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్వహణ కమిటి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

*అశ్వాపురం,జనవరి 14,ప్రభాతవార్త.*



మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం సంఘం నాయకులు కేక్ కట్‌చేసి ఆవిష్కరించారు. మొండికుంటలోని కాసరబాద శ్రీను ఇంటివద్ద మామిండ్ల నాగభూషణం అధ్యక్షతన జరిగిన మండల మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులు కమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా కాపులంతా ఐకమత్యంగా వుండాలని,నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు.గత రెండు సంవత్సరాలలో మండలంలోని కాపు కుటుంబాలలో జరిగిన శుభ-అశుభ కార్యక్రమాలకు 70వేల రూపాయలు ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంబీబీఎస్,ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన కాపు విద్యార్థినీ,విద్యార్థులను ఘనంగా సన్మానించారు. గౌరవ అధ్యక్షులు ఆసా శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు కాసరబాద రాములు,కార్యదర్శి కమటం సురేష్,కోశాధికారి ఆవుల సతీష్,ఆర్గనైజర్ ఆవుల రవి,యువజన అధ్యక్షుడు పర్వత నరేష్,సహాయ కార్యదర్శి నల్లపాటి సత్యనారాయణ, మండల కార్యవర్గసభ్యులు సుంకరి సురేందర్,ఎంపీటీసీ కమటం నరేష్, మాజీ ఎంపీపీ ఊసా అనిల్,నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ కాసరబాద సందీప్,సంఘం నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి బోనాల జాతరను జయప్రదం చేయండి

**-తాడిచర్ల ముదిరాజ్ సంఘం నాయకులు**

*మల్హర్‌రావు, జనవరి 14, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్లలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన లక్ష్మీదేవి బోనాలు, పట్నాల జాతరను మండల ప్రజలు, నాయకులు ఈవేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘ నాయకులు కోరారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినం సందర్భంగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ముదిరాజ్ సంఘం నాయకులు ఆకుల రాజయ్య, గోస్కుల సమ్మయ్య, ఆకుల నారాయణ, బోనగిరి శంకర్, కారుపాకల మొగిలి, ముద్రవేని కిష్టయ్య, చొప్పరి రాజు, వార్డు సభ్యులు కుంట సదానందం, బోనగిరి ఓదేలు, ఆకుల సదానందం తదితరులు ఉన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు...

**-ఆకట్టుకున్న మహిళల రంగవల్లులు**

*మహాముత్తారం, జనవరి 14, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలో శనివారం భోగి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. పాత వస్తువులను భోగి మంటలలో పారద్రోలి భోగి మంటలను కాగారు. ఉదయంనే రేగిపండ్లతో స్నానాలను ఆచరించి భక్తిశ్రద్ధలతో దేవాలయాలకు వెళ్లి దర్శించుకున్నారు. వేకువ జామునే తమ ఇండ్ల ముందర రంగురంగులతో ముగ్గులు వేసి మహిళలు చూపరులను ఆకట్టుకున్నారు. ప్రకృతిలో వచ్చే మార్పులతోనే సంస్కృతి సంప్రాదాయాలను పూర్వం నుండి కొనసాగించడం జరుగుతుందని పలువురు అభిప్రయాపడ్డారు. కాగా పండగ వాతావరణంతో పల్లెలన్నీ కుటుంబ సభ్యులు, బంధుగణంతో కిటకిటలాడింది. దీంతో పల్లెలో పండగ వాతావరణం నెలకొంది.

# ఈ నెల 18న కంటి వెలుగు

**-మణుగూరు మున్సిపాలిటీలో 20 కేంద్రాలు ఏర్పాటు**

**-మణుగూరు మున్సిపల్ కమిషనర్ మురళీ కృష్ణ**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి14:*

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం రెండో విడత ఈ నెల 18న మొదలు కానున్నది. మణుగూరు మున్సిపాలిటీలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందు కోసం 20 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమం నిర్వహించేందుకు రెండు టీంలు ఏర్పాటు చేసి కంటి వైద్య పరీక్షలు విజయవంతంగా నిర్వహించనున్నట్లు మణుగూరు మున్సిపల్ కమిషనర్ నంది మురళీకృష్ణ తెలిపారు. మణుగూరు మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు.

**మొదటి టీం...**

ఈ నెల 18 నుండి 31 వరకు మణుగూరు సబ్ సెంటర్‌లో మంగలిగట్టు, గాంధీబొమ్మ సెంటర్ గ్రామాంలోని ప్రజలకు కంటి వెలుగు పరీక్షలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 1 నుండి 10 వరకు మణుగూరు సబ్ సెంటర్ నందు మణుగూరు, కొత్తకొండాపురం గ్రామాల ప్రజలకు, ఫిబ్రవరి 13 నుంచి 27 వరకు బాపనకుంట సబ్ సెంటర్ నందు బాపనకుంట గ్రామ ప్రజలకు, ఫిబ్రవరి 28 నుంచి మార్చి 27 వరకు ఎంపీపీ యూపీఎస్ శివలింగాపురం నందు శివలింగాపురం గ్రామ ప్రజలకు, అదేవిధంగా మార్చి 28 నుంచి ఏప్రిల్ 12 వరకు, శివలింగాపురం ఎంపీపీ యూపీఎస్ నందు గ్రామం ప్రజలకు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 13 నుంచి 24 వరకు రాజుపేట సబ్ సెంటర్ నందు రాజుపేట గ్రామ ప్రజలకు, ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు శేషగిరి నగర్ సబ్ సెంటర్ నందు శేషగిరి నగర్ గ్రామ ప్రజలకు, మే 3 నుంచి 8 వరకు శేషగిరి సబ్ సెంటర్‌లో శేషగిరి నగర్, బండారుగూడెం, కూరగాయాల మార్కెట్ ఏరియా ప్రజలకు, మే 9 నుంచి 15 వరకు భగత్‌సింగ్ నగర్ పీఎస్ నందు లెనిన్ నగర్, భగత్‌సింగ్ నగర్ గ్రామాల ప్రజలకు, జూన్ 28 నుంచి జూలై 5 వరకు బాపనకుంట సబ్ సెంటర్‌లో విఠల్‌రావు నగర్ గ్రామ ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.



**రెండవ టీం...**

ఈ నెల 18 నుంచి 23 వరకు కమలాపురం సబ్ సెంటర్ నందు కమలాపురం, చిన్నరాయిగూడెం గ్రామస్తులకు, 24 నుంచి 27 వరకు పైలట్ కాలనీ నందు కాళీమాత ఏరియా గ్రామ ప్రజలకు, 30 నుంచి ఫిబ్రవరి 2 వరకు కుంకుడుచెట్ల గుంపు జీపీఎస్ నందు సుందరయ్యనగర్, కుంకుడుచెట్ల గుంపు గ్రామస్తులకు, అదేవిధంగా ఫిబ్రవరి 3 నుంచి 16 వరకు అక్కడే సుందరయ్యనగర్, కుంకుడుచెట్ల గుంపు గ్రామాల ప్రజలకు, 17 నుంచి 21 వరకు బండారుగూడెం సబ్ సెంటర్ నందు బండారుగూడెం, చేపల మార్కెట్ ఏరియా, సీపీఐ ఆఫీసు వెనకాల గ్రామాల ప్రజలకు కంటి వైద్య పరీక్ష నిర్వహించనున్నారు. 22 నుంచి 24 వరకు అక్కడే బండారుగూడెం, ఆదర్శ నగర్ గ్రామాల ప్రజలకు, 27 నుంచి మార్చి 2 వరకు బాలాజీ నగర్, ఎమ్మార్వో ఆఫీసు వెనకాల గ్రామాల ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 3 నుంచి 10 వరకు బండారుగూడెం సబ్ సెంటర్ నందు మేదర బస్తీ, లక్ష్మీ వైన్స్ వెనకాల గ్రామాల ప్రజలకు, 13 నుంచి 15 వరకు పైలట్ కాలనీ సబ్ సెంటర్ నందు గాంధీనగర్ గ్రామ ప్రజలకు, 16 నుంచి 17 వరకు అన్నారం సబ్ సెంటర్ నందు అన్నారం గ్రామ ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహిచండం జరుగుతుందని మణుగూరు మున్సిపల్ కమిషనర్ నంది మరళీ కృష్ణ తెలిపారు.

# 20న డబుల్ బెడ్ రూమ్ ప్రజా సమస్యలపై ప్రదర్శన



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
బడుల్ బెడ్ రూమ్, ప్రజా సమస్యలపై ఈనెల 20న ఇల్లెందు పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవునూరి మధు తెలిపారు. శనివారం ఇల్లెందులోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ప్రభుత్వానికి తిరిగి అసలు గుర్తుకు వచ్చాయని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో విఫలం అయిన పాలక ప్రభుత్వం తక్షణమే ఇప్పటికే నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేద ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కొత్తగా ఇస్తున్న ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలు ప్రకటించిన ప్రభుత్వం ప్రస్తుత ధరలకు అనుగుణంగా రూ.3 లక్షలు సరిపోవని తక్షణమే రూ.5 లక్షలు మంజూరీ చేసి వారికి అనుకూలంగా ఉన్న స్థలాల్లో లబ్దిదారులు ఇళ్ల నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వ హామీ ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా కృషి చేయాలన్నారు. బెడ్‌రూమ్ కాక ఇతర సమస్యలపై ఈనెల 20న పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించననున్నట్లు తెలిపారు. ప్రదర్శన అనంతరం ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, సారంగపాణి, బొగ్గారపు వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామక ఉత్తర్వులు అందించిన జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియా నుంచి కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఒక్కరికి, మరణించిన కార్మికుని వారుసునికి శనివారం జీఎం కార్యాలయంలో జీఎం ఎం.షాలేమురాజు ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టంగా భావించాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని, అలాగే భూగర్భ గనుల్లో పనిచేస్తే నైపుణ్యత పెరుగుతుందని, పని ప్రదేశంలో ఎల్లప్పుడ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని, సంబంధిత అధికారులు తెలిపిన రక్షణ సూత్రాలు నిత్యం పాటిస్తూ సంస్థ పురోగ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉద్యోగంలో చేరిన యువత ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పనిలో నైపుణ్యాన్ని మెరగుపరచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. సింగరేనిలో ఉద్యోగాలు వారసత్వంగా అందించిన తల్లిదండ్రులను, కుటుంబాన్ని పోషించాలని తెలిపారు. రామగుండం-1 ఏరియా భూగర్భ గనిలో పనిచేసేందుకు ఇద్దరికి నియామక ఉత్తర్వులు అందజేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎంటి పర్సనల్ సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావుకు గజమాలతో సన్మానం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు నియోజకవర్గానికి తొలిసారిగా వచ్చిన రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖామంత్రి తన్నీరు హరీష్‌రావును బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరిప్రియ యువ సైనికులు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఇల్లెదు పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి గిన్నారపు రాజేష్ ఆధ్వర్యంలో ఈ సత్కారం జరిగింది. కార్యక్రమంలో ఎంటెక్ మహేందర్, నీలం రాజశేఖర్, సనా రాజేష్, పాలడుగు రాజశేఖర్, సత్తాల హరికృష్ణ, సదర మహేష్, శ్రీరామ్, నెమలి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగాల రాత పరీక్షకు శిక్షకుల దరఖాస్తు ఆహ్వానం

**ఇల్లెందు, ప్రభాతవార్త :**




సింగరేణి ఇల్లెందు ఏరియాలో పోలీసు ఉద్యోగాల కోసం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత దేహదారుఢ్య శిక్షణ పొంది ఉత్తీర్ణులైన 83 మంది అభ్యర్తులకు రాత పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఏరియా జీఎం ఎం.షాలేము రాజు తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ సబ్జెక్టులలో ప్రావీణ్యం కలిగిన శిక్షకులు (ఉపాధ్యాయులు) నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. ఇంగ్లీషు, జనరల్ సైన్సు, అర్థమెటిక్, హిస్టరీ ఆఫ్ ఇండియా, ఇండియన్ కల్చర్, ఇండియన్ నేషనల్ మూమెంట్, ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియోగ్రఫీ, ఇండియన్ జియోగ్రఫీ, పాలిటీ అండ్ ఎకనామి, కరెంట్ ఈవెంట్స్ ఆఫ్ నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ ఇంపార్టెన్స్, టెస్ట్ ఆఫ్ రీజనింగ్, మెంటల్ ఎబిలిటీ, కంటెంట్ పెర్టెనింగ్ టూ స్టేట్ ఆఫ్ తెలంగాణ పైన తెలుపబడిన సబ్జెక్టులలో అర్హత, అనుభవం, ఆసక్తి కలిగిన శిక్షకులు తమ దరఖాస్తులను జీఎం కార్యాలయంలోని సేవా సమితి నందు ఈనెల 21లోగా దరఖాస్తు చేసుకోవాలని, వారికి తగిన వేతనం ఇవ్వబడునని జీఎం తెలిపారు.

## అయ్యప్ప జ్యోతిని వెలిగించి తిలకించిన భక్తులు, గ్రామస్తులు



**కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త :**
కామేపల్లి అయ్యప్ప భక్తమండలి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గ్రామ ప్రజల సమక్షంలో శనివారం సాయంత్రం అయ్యప్ప స్వామి మకరజ్యోతి సందర్భంగా అయ్యప్ప స్వామి నిత్యాన్నదాన పీఠం వద్ద అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారుమోగిపోయింది.మొత్తం పరిసరాలు స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణుఘోష చెప్పారు.అనంతరం అయ్యప్ప స్వామి జ్యోతిని వెలిగించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ వేడుకలలో కన్నమాల రాంబాబు, భాగం రామారావు, కన్నమాల వెంకటేశ్వర్లు, బంజారా వెంకన్న, అమరబోయిన తిరపయ్య, తంగిళ్ళపల్లి తిరుపయ్య, పోలూరి రామచంద్రయ్య, పెరసాని సందీప్, కర్లపాటి రవి, బండి వెంకటేశ్వర్లు, రవి, ఉపేందర్, నవీన్, రాజేష్, నిఖిల్, రామకృష్ణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలి

**కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందోత్సవాలతో సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కామేపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు శనివారం కోరారు.ఎ .సంస్కృతి సాంప్రదాయం ప్రకృతి ఫలసాయాలు మేలు కలయికే మకర సంక్రాంతి అన్నారు గంగిరెద్దుల విన్యాసాలు, నింగిని తాకాలనుకునే పతంగులు, నూతన వస్త్రాలు ,నోరూరించే పిండి వంటకాలతో సంక్రాంతి సంబురాలు 3రోజుల పాటు ఆబాల గోపాలాన్ని అలరించాలని ఆకాంక్షించారు.




## క్రీడలతోనే మానసికోల్లాసం..



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
క్రీడలతోనే మానసికోల్లాసం కలుగుతుందని, యువత క్రీడల్లో రాణించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్‌రావు, నియోజకవర్గ నాయకులు దళ్‌సింగ్‌నాయక్‌లు అన్నారు. ఈ సందర్భంగా శనివారం బర్లగూడెం గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటిలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. గెలుపొందిన జట్లకు మొదటి,రెండవ,మూడవ నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాంబాబు, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగేంద్రబాబు, చింత కళ్యాణ్, రాంబాబు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ఘనంగా భోగి సంబరాలు



**టేకులపల్లి,ప్రభాతవార్త:**
మండలంలో సంక్రాంతి వేడుకల్లో భాగంగా ఏ పల్లెలోచూసిన భోగి పండుగ సంబరాలు అంబరాన్నంటుతాయి. అలాగే ఇంటి ముంగిల్లో రంగవల్లులు, ప్రతి వీధికి బోగిమండలతో సంక్రాంతి వేడుకలను ప్రారంభించి ఆనందోత్సహాల మధ్య జరుపుకుంటారు. భోగి రోజు



తెల్లవారుజాము నుంచే ఎక్కడ చూసినా సందడి నెలకొని భోగిమండలు, ఇళ్ల ముందు రంగుల రంగవల్లులు వేస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలసి సందడి చేసుకోవడం ఆచారంగావస్తోంది. ఇందకు భోగి భోగభాగ్యాలు కలిగించాలని, ఏడాదంతా సుఖశాంతలతో ఉండాలని కోరుకుండూ పాత వస్తువులను తిసివేస్తూ వాటితో భోగిమంటలు వేసుకుంటూ నూతన వస్త్రాలు ధరించి కేరింతలు కొడతారు. అందులో



భాగంగానే మండలంలో చెరుకులోని తీయదనం, పాలలోని తెల్లదనం, ఎగిరే గాలిపటంలోని రంగుల అందం మీ జీవితాలలో ఆనందం నింపాలని కోరుకుంటూ, భోగ భాగ్యాలనిచ్చే భోగి నూతన సంవత్సరంలో సరికొత్త వెలుగులు నింపాలని మనసారా కోరుకుంటూ మనందరికి కుటుంబ సభ్యులతో సహా భోగి పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# మద్దికొండలో ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్





అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: మండలంలోని మద్దికొండ గ్రామంలో నారం వెంకటేష్, సత్యనారాయణ మెమోరియల్ ద్వారా బెటాలియన్ కానిస్టేబుల్ తాటి నాగార్జున ఆధ్వర్యంలో జరుగుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ముగిసింది. ఆదివారం జరిగిన ముగింపు కార్యక్రమంలో పులువురు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌కు మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా మొదటి బహుమతిని రూ.25వేలను నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు జారె ఆదినారాయణ అందజేశారు. అదే విధంగా ఈ టోర్నమెంట్‌లో మొదటి 5 స్థానాల్లో నిలిచిన జట్లలకు 5వాలాబాల్ కిట్‌లను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్‌తో కలిసి క్రీడాకారులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు, ఎంపిటిసి కాసాని దుర్గ, వైఎస్ఆర్‌టిపి నాయకులు సోయం వీరభద్రం, టిడిపి నాయకులు కాట్రం స్వామిదొర, కాంగ్రెస్ నాయకురాలు వగ్గెల పూజ తదితరులు పాల్గొన్నారు.




## ఆనందోత్సాహాలతో భోగి వేడుకలు



అశ్వారావుపేట టౌన్, జనవరి 14 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ నేపథ్యంలో అశ్వారావుపేట మండలంలో సందడి నెలకొంది. సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఇళ్ళ ముందు రంగవల్లులు కనువిందు చేస్తున్నాయి. ఈ క్రమంలో శనివారం భోగి వేడుకలలో నేపథ్యంలో గృహ సముదాయాలు, ప్రధాన కూడలిల వద్ద భోగి మంటలు వేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలను జరుపుకున్నారు. అశ్వారావుపేట మండల వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. భోగిని పురష్కరించుకొని పలుచోట్ల తెల్లవారుజామున భోగి మంటలు వేసి సంక్రాంతికి స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా భోగిమంటల వద్ద పూజలు జరిపారు. ఇంటి ఆవరణలో రంగు రంగులతో కూడిన ముగ్గులతో మహిళలు పండుగకు స్వాగతం పలికారు. అదే విధంగా సుదూర ప్రాంతాల నుండి బంధువుల రాకతో గృహాల వద్ద సందడి నెలకొంది.

# దమ్మపేటలో భోగి వేడుకలు







దమ్మపేట, జనవరి 14 ప్రభాతవార్త: మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో శనివారం భోగి వేడుకలు ఘనంగా జరిపారు. తెల్లవారుఝామున 4గంటల సమయం నుండే పలు వీధుల్లో, ఇళ్ళ వద్ద భోగి పర్వదినాన్ని పురష్కరించుకొని భోగిమంటలు వేశారు. యువత ప్రధాన సెంటర్‌లో భోగి మంటలు వేసి ఉత్సాహంగా గడిపారు. సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని పర్వదినాలు ప్రతీ ఇంటికి పండుగ దినం కావాలని అన్నారు. గృహాల వద్ద ఏర్పాటు చేసిన భోగి మంటల వద్ద నీటిని వేడిచేసుకొని తలస్నానాలు ఆచరించి నూతన వస్త్రాలను ధరించారు. అనంతరం తమ ఇష్టదైవాలకు ప్రత్యేక పూజలు జరిపారు. దీంతో మండల వ్యాప్తంగా బంధువులతో, సంక్రాంతి ముగ్గులతో పండుగ వాతావరణం కొట్టొచ్చినట్లు కనబడింది. స్థానిక గాయత్రీ ఆశ్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రేమ్‌సుస్థిర మూర్తీజి ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహికంగా భోగిపళ్ళు పోసి వేడుకలు జరిపారు.

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

అశ్వారావుపేట రూరల్, జనవరి 14 ప్రభాతవార్త:



విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మరణించిన సంఘటన శనివారం పట్టణంలో చోటు చేసుకుంది. స్థానిక దండాబత్తుల బజార్‌లో నివాసం ఉంటున్న బొజ్జం బంగారయ్య(54) తన వాటర్ సర్వీసింగ్ పాయింట్‌లో పనిచేస్తుండగా ప్రమాదశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించాడు. దీంతో పండుగ పూట ఆ కుటుంభంలో విషాదం అలముకుంది.

# తాళ్ళగూడెంలో భోగి వేడుకలు







కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త: కామేపల్లి మండలంలో భోగి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి పండుగకు ముందురోజు భోగి వేడుకలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భోగభాగ్యాలు తేవాలని ఆకాంక్షిస్తూ భోగి పండుగను కోలాహలంగా కన్నులపండువగా నిర్వహించారు.ఈ వేడుకలను పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి ఇంటి ముంగిట ముగ్గులు వేసి గొబ్బెలను పెట్టారు.సంతోషాల సంక్రాంతి పండుగకు మహిళలు స్వాగతం పలికి గోదా కళ్యాణం నిర్వహించారు.సాంస్కృతిక సాం్ప్రదాయాలకు ప్రతీకగా బోగి మంటలు వేసి పిల్లలకు భోగిపళ్ళు పోసారు.తాళ్ళగూడెంలో ఘనంగా నిర్వహించిన భోగి వేడుకలలో పింజరమడుగు ఎంపిటీసీ నల్లమోతు లక్ష్మయ్య దంపతులు, గ్రామ పెద్దలు నెల్లూరు వెంకటప్పయ్య, నల్లమోతు తులసమ్మ, నల్లమోతు వసంత, నల్లమోతు అనసూర్యమ్మ, నారపాటి శ్రీహరిక, మహిళలు, యువజనులు, బాలికలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడారంగంలో రాణించాలి



కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త: యువత క్రీడల పట్ల అవగాహన అలవర్చుకొని రాణించి ముందుకు సాగాలని ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, సర్పంచ్ గుగులోతు దేవి, ఉప సర్పంచ్ వింజం నాగభూషణం,సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ పిలుపునిచ్చారు. పింజరమడుగు గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గుజ్జర్లపూడి రాంబాబు కుమార్తె భాను జ్ఞాపకార్థం డీవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను శనివారం వారు లాంఛనంగా ప్రారంభించారు. క్రీడాకారులు, యువజనులను ఉద్దేశించి వారు ప్రసంగించారు.క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఐకమత్యాన్ని పెంపొందిస్తాయన్నారు. యువత విద్యారంగంతో పాటు క్రీడారంగంలో రాణించాలని కోరారు.మంచి అలవాట్లు అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐకి చెందిన జిల్లా బాధ్యులు రమేష్, కిన్నెర రామచంద్రయ్య, బందర్, గ్రామ పెద్దలు ఏపూరి రామయ్య, గుజ్జర్లపూడి చిన్న వెంకయ్య, చిప్పలపల్లి ప్రసాద్, చల్ల వెంకటేశ్వర్లు, యువజనులు,గ్రామస్తులు, డీవైఎప్ఐ ప్రతినిధి బృందం, సిపీఎం ,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు విజయవంతానికి ముమ్మర ప్రచారం



కామేపల్లి, జనవరి 14 ప్రభాతవార్త: కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను కూడా పంపిణీ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకొని అవసరమైన వారు ఉచితంగా అందజేయనున్న కళ్ళజోళ్ళను పొందాలని కోరారు.ఈ సదవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాల న్నారు.ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవీఎస్ సూచనల మేరకు నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామస్తులు, యువజనులు, పంచాయితీ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బహిరంగసభను విజయవంతం చేయాలి: నామా, రాములునాయక్

**-జనసమీకరణలో ముందుండాలి**

**-కార్యకర్తలకు ఎంపి, ఎంఎల్ఏ పిలుపు**

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 14*

ఈనెల 18న ఖమ్మంలో జరిగే భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ బహిరంగసభను విజయవంతం చేయాలని ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు, వైరా ఎంఎల్ఏ లావుడ్యా రాములునాయక్ అన్నారు. కారేపల్లిలో గల వైఎస్ఎన్ గార్డెన్‌లో శనివారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ అధ్యక్షతన జరిగిన సన్నాహాక సమావేశంలో వారు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ సింగరేణి మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలను పార్టీ కార్యకర్తలను సభకు తరలించే బాధ్యత గ్రామ కమిటి అధ్యక్షులు, మండల కమిటి నిర్వరి ్తంచాలన్నారు. తెలంగాణలో ప్రభుత్వం గత 8 సంవత్సరాలుగా ఎన్నో



సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ దేశానికే మార్గదర్శకంగా నిలిచిందన్నారు. బిఆర్ఎస్ ఆవిర్బవించిన తరువాత తొలి బహిరంగసభ ఖమ్మంలో నిర్వహించటం పట్ల హర్షం వ్యక్తం చేసారు. గ్రామ కమిటి, మండల కమిటిలతో పాటు ప్రజాప్రతినిధులు జనసమీకరణలో ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు ప్రతి కార్యకర్త బాధ్యత వహించి పార్టీ అభివృద్ధికి తమ వంతు సహకారం అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ ఎంఎల్ఏ శ్రీకాంత్ కిరణ్, మౌలిక సంస్థల సదుపాయాల కల్పన



చైర మ్‌న్ శ్రీధర్‌రెడ్డి, సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల, నాయకులు తోటకూరి పిచ్చయ్య, ముత్యాల సత్యనారాయణ, గుగులోతు శ్రీనునాయక్, బత్తుల శ్రీనివాసరావు, తోటకూరి రాంబాబు, దారావత మంగీలాల్, మల్లెల నాగేశ్వరరావు, బానోతు పద్మావతి, అజ్మీర అరుణ, ఈశ్వరీ నందరాజ్, శివరాత్రి అచ్చయ్య, బానోతు వీరన్న (చక్రం), శ్రీనివాస్, దారావత్ పాండ్యానాయక్, సక్రు, అడ్డగోడ అయిలయ్య, అజ్మీర వీరన్న, బానోతు కుమార్, రావూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తగా రాణిస్తున్న గిరిజన బిడ్డ

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 14*

మారుమూల గిరిజన గ్రామంలో జన్మించి శాస్త్రవేత్తగా ఎదిగి దేశస్తాయిలో ప్రదమ స్తానంలో నిలిచిన గిరిజన ఆణిముత్యం అశ్వినీకి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండలం గంగారం తండాకు చెందిన నూనావత్ మోతీలాల్-నేజీ దంపతుల కుమార్తె జాతీయ స్థాయి అగ్రికల్చరల శాస్త్రవేత్తల ఎంపికకు నిర్వహించిన నియామకాలలో ప్రధమ స్తానం సంపాదించి తెలంగాణ గిరిజన బిడ్డగా సత్తా చాటారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో అగ్రికల్చరల్ బిఎస్‌సి చదివి పిహెచ్‌డి చేస్తున్న అశ్వినీ జనటిక్స్ అండ్ ప్లాంటు బ్రిడింగ్‌లో శాస్త్రవేత్తగా ఎంపికై జాతీయ స్తాయిలో ప్రథమ స్తానంలో నిలిచారు మారుమూల గిరిజన గ్రామమైన గంగారం తండాలో జన్మించిన అశ్వినీ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో బాల ్యం నుండే చదువుపై ఆసక్తి ఉండడం ఆమె కష్టానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఎంతో కష్టపడి కూలీనాలీ పనులు చేస్తూ తల్లిద ండ్రులు ఆమె విద్యకు సహాయ సహకారాలు అందించారు. ఆమె పట్టుదల, కృషి, ఉన్నత స్తానం పొందేందుకు దోహదం చేసాయి. ఆ గ్రామానికి చెందిన యువతి శాస్త్రవేత్తగా ఎంపిక కావడంతో గ్రామస్తులు అశ్వినీని దీవిస్తూ తల్లిదండ్రులను



అభినందించి మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఆమె తల్లిదండ్రులు మాట్లాడుతూ చిన్నతనం నుండి ఏదో సాధించాలనే తపనతో పడిన కష్టానికి నేడు ప్రతిఫలం లభించిందన్నారు. గ్రామస్తులు మండల ప్రజాప్రతినిధులు అధికారులు అశ్వినీ సాధించిన ఘనతను కొనియాడారు.

## ఠాగూర్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

*వైరా, జనవరి14,ప్రభాతవార్త:*

వైరాలోని ఠాగూర్ విద్యాసంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత ముగ్గు వేసి ముత్యాల ముగ్గుల పోటీలు ప్రారంభించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి ప్రత్యేక వేషధారణతో మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా సంక్రాంతి సంబరాలు ఆటపాటలతో అందమైన ముత్యాల ముగ్గులతో హరిదాసు వేషధారణతో బోగిమంటలు వేసి బోగి మంటల చుట్టూ అధ్యాపకులు, విద్యార్థులు నృత్యాలు చేస్తూ



అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ మన సంస్కృతిక సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, మజీద్, నాగలక్ష్మి, హేమలత, హుస్సేన్, బి.శైలజ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైరాలో కన్నుల పండువగా భోగి

*వైరా, జనవరి14,ప్రభాతవార్త:*

వైరా మండలంలో బోగి పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. సంక్రాంతి రాకతో ఎక్కడ చూసినా పండుగ కళ కనిపించింది. మహిళలు ఇళ్ళ ముందు రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. పండుగ సందర్భంగా గంగిరెద్దుల విన్యాసాలు కనిపించాయి. పండుగ సందర్భంగా గాలిపటాలను ఎగరవేసి బోగితో పాటుగా పశువులను పూజించారు. తెల్లవారుజామునే బోగి మంటలు వేసి బోగి మంటలు చుట్టూ తిరిగారు. వైరా గాంధిచౌక్‌లో శ్రీలక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ



వేద పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బోగి మంటలు వేశారు. ప్రతి ఇంటి ముందు బోగి కుండల ముగ్గులు వేశారు. ఇళ్ళ ముందు రంగవల్లులు, రధాలు ముగ్గులు వేశారు. గడపలకు పసుపు కుంకుమ దర్వాజోలకు



మామిడి తోరణాలు అలంకరించారు. బోగి పండుగ పురస్కరించుకొని స్నేహితులు కుటుంబ సభ్యులు బంధువులు తోటి వారందరికీ పండుగ గొప్పతనాన్ని వివరిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తూ బోగితో ఇళ్ళలో పండుగ కళ వచ్చింది. తెలుగు లోగిళ్ళు సరికొత్తగా కళకళలాడుతున్నాయి. బంధువులు, స్నేహితులతో తెలుగు పలెల్లఉ పండుగ వాతావరణం నెలకొంది.




## గ్రామీణ క్రీడల పోటీలు ప్రారంభం



*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 14*

మకర సంక్రాంతి పండుగ సందర్భంగా ఎర్రబోడు గ్రామంలో దమా ్మలపాటి వెంకటేశ్వర్లు, దమ్మాల పాటి సత్యనారాయణ, వరమ్మల జ్ఞాపకార్ధం గ్రామీణ క్రీడలు ముగ్గుల పోటీలను శనివారం వారి కుటుంబీకులు దమ్మాలపాటి ప్రభాకర్, కృష్ణ ప్రసాద్‌లు ప్రారంభించారు. ప్రతి సంవత్సం సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ సాంపద్రాయాలను ప్రతిబింబించే క్రమంలో డివైఎఫ్ఐ,ఐద్వా ఎర్రబోడు గ్రామ కమిటిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో సం క్రాంతి ముగ్గులు, తాడు లాగటం, కబడ్డీ, ఇతర పోటీలను నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది.క్రీడలను ప్రారంభించిన నిర్వాహకులు మాట్లాడుతూ ప్రధమ, ద్వితీయ తృతీయ స్తానాల్లో నిలిచిన జట్లకు మెమెంటోతో పాటు పారితోషికం చెల్లించటం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురసం సత్యనారాయణ, నర్సింగ్ శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, వజ్జా రామారావు, కడియాల రాజు, కురసం శ్రీను, దమ్మాలపాటి నాగేశ్వరరావు, కిషన్‌రావు, సీతయ్య,మాధవరావు, ఉపేందర్, కాటేపలి ్ల నవీన్, పూనెం బాబు,వెంకన్న,ప్రసాధ్ పాల్గొన్నారు

## 16న ముగ్గుల పోటీలు

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 14*

ఎన్టీఆర్ వర్దంతి సందర్భంగా ఈనెల 16న కారేపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద జిల్లాస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని గ్రామ శాఖ అద్యక్షులు ఎండి యాకూబ ఆలీ, నాయకులు కంచి రమేష్‌నాయుడు తెలిపారు. కారేపల్లిలో శనివారం వారు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్‌టిర్ 27వ వర్ధంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు 18న బహుమతి ప్రధానం, అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కనగాల సాంబశివరావు, మండెపూడి శ్రీనివాసరావు,పోలూరి రామారావులు హాజరు అవుతున్నట్లు చెప్పారు ప్రధమ, ద్వితీయ బహుమతులుగా పట్టుచీరలను అందజేయడంతోపాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతి అందజేస్తున్నట్లు చెప్పారు

## ఘనంగా గోదారంగనాధుల కళ్యాణం

*వైరా, జనవరి14,ప్రభాతవార్త:*

వైరా కోదండ రామాలయంలో నెల రోజుల ధనుర్మాసం



పురస్కరించుకొని సంక్రాంతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో గోదారంగనాధుల కళ్యాణం ఘనంగా జరిగింది. ఉదయం ప్రాత:కాల ఆరాధనతో ఆలయంలో పూజలు ప్రారంభమయ్యాయి. సూర్యుడు ధనసు రాశిలో ధన సంక్రమణలో పవిత్ర ధనుర్మాసం వ్రతం ఆరంభమైంది. నెల రోజులు ఆలయంలో విశేష పుణ్యాదాయక లక్ష తులసి పూజలు నిర్వహించారు. 15న ఆదివారం సంక్రాంతి ప్రత్యేక పూజలతో ధనుర్మాసం వ్రత మహోత్సవాలు ముగిస్తాయని వెంకటయ్య దంపతులు భక్తులు పీఠల మీద కూర్చొని ఘనంగా నిర్వహించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- విద్య నేర్పిన గురువులను ఘనంగా సత్కరించిన పూర్వ విద్యార్థులు- ఉన్నతంగా ఎదిగిన ఊరు మరవరాదని భావించి...

### - లింగగూడెంలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

పెనుబల్లి, జనవరి 14, ప్రభాతవార్త

ఏళ్ళ నాటి క్రితం పాఠశాల విద్య పూర్తి చేసుకుని చెట్టుకొకరు, పుట్టకొకరు వెళ్ళిన వారు అలనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవాలని, చిన్ననాటి మిత్రులతో ఆనందాన్ని పంచుకోవాలని పూర్వ విద్యార్థుల సమ్మేళనం పేరిట ఒకచోట ఏకమయ్యారు. విద్యాబుద్దులు నేర్పిన గురువులను కలుసుకోవాలని, వారిని సత్కరించాలని, వారితో ఆప్యాయతను పంచుకోవాలని 1980 నుంచి 2008 సంవత్సరం వరకు మండల పరిధిలోని లింగగూడెం పాఠశాలలో చదివిన విద్యార్థులు అపూర్వ కలయిక కార్యక్రమం శనివారం ఆ పాఠశాల ఆవరణలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఉన్నతంగా ఎదిగిన ఊరు మరవరాదని భావించిన వీరు తెలుగు ప్రజల అతి పెద్ద పండుగ అయిన సంక్రాంతి పర్వదినాన కార్యక్రమం నిర్వహించినప్పటికీ విద్యార్థులు వారికి చదువునేర్పిన గురువులు ఈ కలయిక ద్వారా పరవశించిపోయారు. 40 ఏళ్ళనాడు ఆ పాఠశాలలో చిగురించిన స్నేహం, ఎన్నో ఏళ్ళ తరువాత నేడు వారిని మళ్ళీ ఒక చోటకు చేర్చడం ఆనందదాయకంగా భావించారు. ఈ



కార్యక్రమంలో ఇక్కడ చదువుకొని స్వర్గస్తులైన తోటి విద్యార్థులు, గురువులకు సంతాపం వ్యక్తం పాటించారు. ఉద్యోగాలు, వ్యాపారాలు, వివాహాలు, పిల్లలు, సంసారం అన్ని ముగిసినప్పటికీ ఉన్న తంగా ఎదిగినా.. ఊరు మరవరాదని భావించి ఎక్కడెక్కడో ఉన్న వీరంతా ఇక్కడ ఏకమై ఒకరినొకరు ఆప్యాయంతో పలకరించుకుంటూ గడిపారు. శిలలు కరిగి అలలుగా మారిన వేళ ఒకరినొకరు చిన్ననాటి జ్ఞాపకాలను, ఆనందాన్ని, ఆహ్లాదాన్ని పంచుకు న్నారు. ఇక్కడ వారి ప్రాథమిక విద్య పూర్తై ఏళ్ళు గడిచినప్పటికీ వారి మధ్య అదే అప్యాయత, అదే స్నేహబంధం, బాల్య స్నేహితులను చూడటానికి చిన్న పిల్లలుగా మారి ఆలనాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. వీరికి చదువు నేర్పిన ఉపాధ్యాయులు సైతం ఈ కార్యక్రమంలో పాలొగని ఏడుపదుల వయసులో నవ్వులు విరబోస్తూ, సంతోషాలు కలబోస్తూ, ఆనందాలు వలకపోస్తూ పూర్వ విద్యార్థులను చూసి



పులకరించిపోయారు. పాఠశాల జ్ఞాపక ాలను పూర్వవిద్యార్థులతో నెమరవేసుకున్నారు.

**గురువులకు ఘన సత్కారం...**

పాఠశాల పూర్వ విద్యార్థి కొరస గంగాధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 1980 నుంచి 2008 మధ్య కాలంలో పాఠశాలలో పనిచేసిన గురువులను పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా శాలువాలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. సత్కారం పొందిన వారిలో కొండబోలు కోటేశ్వరరావు, వనమా చెంచిరెడ్డి, మల్లెం వెంకటేశ్వరరావు, మునీశ్వ రరావు, మల్లయ్య, విద్యాసాగర్, జగన్మోహ న్రావు, రామారావు, స్వర్ణకుమారి, సరస్వతి, వెంకటేశ్వరరావు, శ్రీరామారావు, పూర్ణచంద్రరావు, రామయ్య, మాధవరావు, హనుమంతు, గ్రామ ప్రముఖులు చీకటి రామారావు, నరసింహారావు, గ్రామ ఉప సర్పంచ్ చీకటి అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వయసులోనే రామారావు మరణం బాధాకరం

### - మాజీ మంత్రి తుమ్మల

తల్లాడ, జనవరి 14, ప్రభాతవార్త

ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న తరుణంలో చిన్న వయసులోనే ప్రజల నుండి దూరమైన రామారావు మరణం బాధాకరం అని



మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో గురిజాల రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మిత్రులు రామారావుపై ఉన్న అభిమానంతో విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయం అని, ప్రజామోదం పొందిన రామారావు గ్రామస్థుల మధ్య లేకపోవడం దిగ్భ్రాంతికి గురిచేసిందని, రామారావు చేసిన సేవలవల్లే ఎంపిటిసిగా, సర్పంచ్గా విజయం సాధించారని గుర్తుచేశారు. రామారావు మరణం



కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచరులకు విచారాన్ని మిగిల్చిన ఆయన ఆశయాలకు తగ్గట్లుగా నేటి యువత కొనసాగించాలని కోరారు. రామారావు మరణం మన చేతుల్లో లేకపోయినా అందరి మన్ననలు పొంది అనతికాలంలోనే ప్రజలకు దూరం కావడం దురదృష్టకరం అన్నారు. ఏ లక్ష్యం కోసమైతే రామారావు గ్రామాభివృద్ధికి పాటుపడ్డారో ఆ ఆలోచనల కోసం గ్రామస్థులు పాటుపడాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణ మూర్తి, ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకరరావు, దుండేటి వీరారెడ్డి, పాసంగులపాటి లక్ష్మీనారాయణ, అనుమోలు బుజ్జిసాగర్, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కేతినేని హరీష్, తాతా భాస్కరరావు, అయినాల రామలింగేశ్వరరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, అనుమోలు వెంకటేశ్వరరావు, టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి గాదంశెట్టి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ పులి కృష్ణయ్య, కొమ్మినేని వెంకటేశ్వర్లు,



గురిజాల వెంకటయ్య, పైడిపల్లి రవి, గోవిందు శ్రీను, మర్సకట్ల బాబూరావు, అనుమోలు నాగేశ్వరరావు, మారెళ్ల లక్ష్మణరావు, అనుమోలు శ్రీను, రాంబాబు, ఇంజం వెంకటేశ్వర్లు, బండారుపల్లి రామారావు, మల్లెల హనుమంతరావు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, ముప్వా మురళీధరరావు, కేతినేని చలపతిరావు, సరికొండ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కులాల వారీగా భోగి మంటలు

తల్లాడ, జనవరి 14, ప్రభాతవార్త

ఓ వైపు పండుగలకు సంబంధించి సాంస్కృతీ సాంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన చెందుతుండగా మరో వైపు కులాలవారీగా భోగి మంటలు వేస్తుండటంతో ప్రజల్లో అసహనం వ్యక్తమవుతోంది. సంక్రాంతి పండుగంటేనే ఎంతో విశిష్టమైనది కాగా ఏడాదికోరోజు దూర ప్రాంతాల నుంచి వచ్చి కుటుంబ సభ్యులతో గడుపుకునే భోగి మంటలు



కులాలవారీగా విడిపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఎవరికి వారు తమ ఆధిపత్యం కోసం భోగిమంటలను కూడా వాడుకునే పరిస్థితి నెలకొందంటే రాను రాను ఈ పరిణామాలు



పండుగలకు కూడా చుట్టే పరిస్థితి నెలకొందనటంలో సందేహం లేదు. తల్లాడలో దగ్గుల శ్రీనివాసరెడ్డి ఇంటి వద్ద రెడ్డికులస్థులు, చౌదరి నగర్లో కమ్మవారు భోగి మంటలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయగా నారాయణపురంలో సొసైటీ చైర్మన్ వీరమోహన్రెడ్డి భోగిమంటల సందర్భంగా కోలాటంలో పాల్గొన్నారు.




## సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో జరుపుకోండి

తల్లాడ, జనవరి 14, ప్రభాతవార్త



సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని తల్లాడ ఎస్సై సురేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలో ఎవరైనా కోడిపందాలు, పేకాట, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గాలిపటాలు ఎగరేసేవాళ్ళు విద్యుత్ తీగల పట్ల జాగ్రత్తతీసుకోవాలని, చిన్న పిల్లలను దాబాలు, బంగ్లాలపై ఎగురవేసేటప్పుడు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చైనా మాంజా వినియోగించకూడదన్నారు. ఆటల్లో సంపాదించుకోవాలని అత్యాశకు పోతే కుటుంబాలు చిందర వంద అవుతాయని, వీటిని గమనించి అప్రమత్తంగా ఉండాలన్నారు. మండలంలో ఇప్పటికే పోలీస్లు నిరంతరం గస్తీ నిర్వహించడం జరుగుతుందన్నారు. చట్టాలు కఠినంగా ఉన్నందున ప్రజలు నిబంధనలకు అనుగుణంగా ఉండాలన్నారు.

## సంభాని చంద్రశ్రేఖర్ జన్మదిన వేడుకలు



తల్లాడ, జనవరి 14, ప్రభాతవార్త

మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ 73వ జన్మదిన వేడుకలను శనివారం తల్లాడలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంభానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, తల్లాడ టౌన్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు గోగుల రాఘవ, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్ళ వెంకటేశ్వర్లు, ఎస్టీ సెల్ అధ్యక్షులు అంజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నేలవెల్లి వెంకటయ్య, సీనియర్ నాయకులు ముప్వా రోశయ్య, గాంధీ, ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు చిత్తలూరి రమేష్, గొల్లగూడెం మాజీ సర్పంచ్ గుండ్ల వెంకటేశవర్లు, తల్లాడ మాజీ జట్పీటిసి దశరథ్ నాయక్, తల్లాడ మండల మైనార్టి సెల్ అధ్యక్షులు మజార్ పాషా, కటికి కాంతారావు, కటికి నరసింహారావు, కృష్ణార్జున, దుగ్గిదేవర కృష్ణయ్య, షేక్ జమాల్, రవిలతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో ఘనంగా భోగి వేడుకలు

కల్లూరు, జనవరి 14, ప్రభాతవార్త



భోగి పర్వదినాన్ని శనివారం కల్లూరులో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కల్లూరు మండలంలో శనివారం తెల్లవారుజామునుండి గ్రామస్థులు భోగి మంటలు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో మహిళలు తమతమ ఇళ్ళ ముందు అందంగా రంగవల్లులను వేశారు. గంగిరెద్దుల వారు గ్రామాల్లో సందడి చేశారు.

# బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి:బ్రహ్మయ్య

*నేలకొండపల్లి, జనవరి 14 (ప్రభాతవార్త):* ఈ నెల 18వ తేదీన ఖమ్మం నగరంలో జరుగనున్న బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ తొలి బహిరంగ సభను విజయవంతం చేయాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పిలుపు నిచ్చారు. బిఆర్ఎస్ మహాసభ విజయవంతం కోరుతూ శనివారం నేలకొండపల్లి, సుర్దేపల్లి, అమ్మగూడె ం తదితర గ్రామాలలో బిఆర్ఎస్ గ్రామసభలను నిర్వహించారు. ఈ సభలలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కేసిఆర్, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాష్ట్ర



మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ రాజకీయ పార్టీల జాతీయ నాయకులు పాల్గొంటారని ఆయన చెప్పారు. ఈ సభకు వేలాదిగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువకులు, విద్యార్థులు తరలి వెళ్ళి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, పైనంపల్లి, నేలకొండపల్లి, రామచంద్రాపురం పిఏసిఎస్‌ల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, గూడవల్లి రామబ్రహ్మం, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, వివిధ దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, బాజా నాగేశ్వరరావు, కూరాకుల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, కొండా కనకప్రసాదు, గడ్డం లక్ష్మయ్య, వాకా శ్రీనాథ్, భాను, కుక్కల సామేలు, పగిడికత్తుల రాంబాబు, మాధాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలి: రేగూరి

*నేలకొండపల్లి, జనవరి 14 (ప్రభాతవార్త):* సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ, నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు పిలుపు నిచ్చారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి, వాసవి క్లబ్ వనిత భక్తరామదాసు, స్థానిక వాసవి క్లబ్ కపుల్స్, వాసవి క్లబ్ 2020, రాజేశ్వరపురం వాసవి క్లబ్ కన్యకాపరమేశ్వరీ క్లబ్‌లు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నేలకొండపల్లి లోని ఆదిత్య రైస్ మిల్లు నందు మహిళలకు ముగ్గుల పోటీలను విజయవంతంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో విజేతలయిన మహిళలకు బహుమతులను వాసవి క్లబ్ ఇంటర్నేషనల్





జాయింట్ సెక్రటరీ, నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, స్థానిక పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య అందచేసారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను దేవరశెట్టి స్రవంతి, నకిరికంటి పావని, ఆదిలక్ష్మీలు గెలుపొందారు. అలాగే, మిగిలిన వారందరికి కన్సోలేషన్ బహుమతులను డిస్ట్రిక్ట్ వి106ఏ రీజియన్ ఫైవ్ చైర్మన్ దోసపాటి చంద్రశేఖర్, ఉదయ్ సాయి ఏజన్సీస్ ప్రొప్రయిటర్ మాటూరి సుబ్రమణ్యం అందచేసారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన మద్దినేని పద్మ, కోడూరి లక్ష్మీలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు కొత్తా జనార్దన్‌రావు, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ కొత్తా రాణి, జోన్ చైర్మన్స్ షరాబు పవన్, కొత్తా కరుణ, గెల్లా కృష్ణారావు, అధ్యక్షుడు కొత్తా సోమశేఖర్, దోసపాటి ఉషారాణి, తెల్లాకుల వెంకటేశ్వర్లు, పసుమర్తి గురునాథం, కందుకూరి సోమశఖర్‌గుప్తా, కార్యదర్శులు, క్లబ్ సభ్యులు

# ఘనంగా గోదాదేవి కళ్యాణోత్సవం

*నేలకొండపల్లి, జనవరి 14 (ప్రభాతవార్త):* ధనుర్మాసనం పురస్కరించుకుని నేలకొండపల్లి లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం, శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరంల నందు శనివారం గోదాదేవి కళ్యాణోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవం వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ రాయపూడి శ్రీనివాసరావు, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం చైర్మన్ కూరాకుల నాగేశ్వరరావు, ఆయా దేవాలయాల పాలక మండలి సభ్యులు, దేవాదాయశాఖ ఈవో పి.నారాయణాచార్యులు, శ్రీభక్తరామదాసు ధ్యాన



మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం అర్చకులు ముడుంబై రామానుజాచార్యులు, భక్తులు కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, కొల్లి గోపాలరావు, ఉన్నం వెంకయ్య

# క్రీడా మైదానాలకు చెరువు శిఖం భూములు

## - వర్షాలు వస్తే అంతే సంగతులు - అధికారుల నిర్లక్ష్యం క్రీడాకారులకు శాపం

*దంతాలపల్లి, జనవరి 14, (ప్రభాతవార్త):* గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ప్రభుత్వం క్రీడాకారుల సంక్షేమం కోసం ప్రతి ప్రాంతంలో క్రీడా మైదానాలు ఏర్పాటుచేసి క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో గత సంవత్సర కాలం నుండి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని క్రీడాకారులకు అనువుగా ఉండే క్రీడా మైదానాలను ఏర్పాటుచేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ అందుకు భిన్నంగా ప్రభుత్వాధి కారులు వ్యవహరిస్తూ కొన్ని గ్రామాలలో క్రీడా మైదానాలను క్రీడాకారులకు ఉపయోగం లేకుండా ఉన్న స్థలాలను ఇచ్చారు. దీనిలో భాగంగా దంతాలపల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో క్రీడా మైదానాలు కేటాయించిన స్థలాలను అధికారులు చెరువు శిఖం భూములలో ఏర్పాటుచేశారు. దీంతో వర్షాకాలంలో చెరువులు



పూర్తి స్థాయిలో నిండిపోతే క్రీడా మైదానాలకు కేటాయించిన స్థలాలు క్రీడాకారులకు పనికి రాకుండా పోవడమే కాకుండా వారికి శాపంగా మారక తప్పదని ప్రజలు అంటున్నారు. ఇప్పట కైనా అధికారులు తూతూ మంత్రంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించకుండాభవిష్యత్తు తరాలకు ఉపయోగ పడే విధంగా క్రీడా మైదానాలు ఉండాలంటే క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా ఉండే అనువైన స్థలంలో క్రీడామైదానాలు ఏర్పాటుచేస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.






ముత్తారం రాముల వారిని దర్శించుకున్న మంత్రి, ఎంపీ, మాజీ మంత్రి

*ముదిగొండ,జనవరి 14, (ప్రభాతవార్త ):* సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి కేసీఆర్ సీపీఆర్వో వనం జ్వాలా నర్సింహారావులు ముదిగొండ మండలం ముత్తారంలోని శ్రీ సీతారామ చంద్రస్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు మంగళవాయిద్యాల పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మరింత బలోపేతం కావాలని తెలంగాణ రాష్ట్రం మాదిరిగానే యావత్ దేశం సుభిక్షంగా వర్ధిల్లాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు హరీష్‌రావు, రవిచంద్ర, నాగేశ్వరరావు, నర్సింహారావులను శాలువాలతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి, జడ్పీటీసీ పసుపులేటి దుర్గా వెంకట్, వనంవారికి కృష్ణాపురం సర్పంచ్ తుపాకుల రమాదేవి, మేడపల్లి సొసైటీ అధ్యక్షుడు సామినేని వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుకు శాపంగా మారిన మిర్చి సాగు

*కురవి, జనవరి 14, (ప్రభాతవార్త):*



కొంతమంది భూమి లేని రైతులు ఇతర రైతుల వద్ద భూములను కౌలుకు తీసుకొని వరి సాగుతో పాటు మిర్చి ఇతర పంటలను సాగుచేసుకుం టున్నారు. ఈ క్రమంలోనే కొంతమంది కౌలు రైతులు మిర్చి తోట సాగుచేసి అధిక దిగుబడి రావాలని అధికారుల సూచనలు, ఇతర రైతుల ఆలోచనల ప్రకారం మిర్చి తోటకు పలు రకాల నాసిరకమైన రసాయనిక మందులు వాడడం వలన కనీసం మిర్చి తోటకు పూత కూడా రాకపోవడంతో భూమి ఇచ్చిన రైతుకు, పంటకు తెచ్చిన పెట్టుబడి కూడా రాక అనేకమంది కౌలు రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు అనేకం ఉన్నాయి. ఈ క్రమంలోనే మండలంలోనే బలపాల గ్రామానికి చెందిన పిట్టల వెంకన్న అనే కౌలు రైతు మరో రైతు వద్ద భూమి కౌలుకు తీసుకొని మిర్చి తోటను సాగుచేయడంతో పంట చేతికి రాక తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలా అని మిర్చి తోటను చూస్తూ లబోదిబోమంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మార్కెట్‌లోకి నాసిరకమైన మందులు, విత్తనాలు రాకుండా అడ్డుకట్ట వేసి ప్రభుత్వం ద్వారా నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరిలో పోటీతత్వం ఉండాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 14, (ప్రభాతవార్త):* సమాజంలో ప్రతి ఒక్కరికి పోటీ తత్వం ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమని నాయకులు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో 24వ వార్డులో వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న సహకారంతో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో మార్నేని కిరణ్ కుమార్, పిట్టల గోపాల్, బాదరబోయిన యాకయ్య, అజయ్, కార్తీక్, ఇందిరా రెడ్డి, రాజు, సత్యనారాయణ, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, నాగన్న, వినీత్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా భద్రాద్రి రామయ్య రాపత్తోత్సవం

**-ఘనంగా నిర్వహించిన పట్టణ ప్రముఖులు డా.ఎస్.ఎల్. కాంతారావు దంపతులు**

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భారతదేశంలోనే దక్షిణ అయోధ్యగా పిలువబడే భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీవైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలలో భాగంగా విలాసోత్సవాలు శనివారం సాయంత్రం నాలుగు గంటలకు దసరా మండపంలో పట్టణ ప్రముఖులు డాక్టర్ ఎస్ఎల్.కాంతారావు దంపతులు, బి.సుబ్బరావు, ఎస్.ఎన్.వి.రామారావు, పి.రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా



డా.ఎస్.ఎల్.కాంతారావు దంపతులు శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం నుండి స్వామి వారి ఉత్సవమూర్తులను మేళతాళాలతోను, కోలాట నృత్యాలతో, బాణాసంచా వేళుళ్ళతో అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో ఊరేగింపుగా బయలుదేరి భద్రాచలం పురవీధుల మీదుగా భక్తులకు దర్శనమిస్తూ ప్రత్యేక పల్లకీలో దసరా మండపంనకు చేరుకున్నారు. ప్రముఖ సంఘ సేవకులు,వైద్యులు డా.ఎస్.ఎల్.కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఎంతో వైభవోపేతంగా నిర్వహించిన రాపత్తు ఉత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం మొదలు నుండి చివరి వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తుల కోలాహల నడుమ జరిగింది. తెలుగు ప్రజల అత్యంత పవిత్రతో జరుపుకునే ముఖ్యమైన పండుగ రోజైన భోగి పండుగ రోజున స్వామి వారి రాపత్తోత్సవ సేవలో పాల్గొని తరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని స్వామి వారిని ఊరేగింపుగా పల్లకీ మోసుకుని తీసుకుని రావడం అనంతరం మా దంపతుల ఆధ్వర్యంలో ఇంతటి ప్రాముఖ్యమైన ఉత్సవాలు నిర్వహించడం స్వామి వారు కల్పించిన అదృష్టంగా భావిస్తున్నామని డా.ఎస్.ఎల్.కాంతారావు సంతోషంగా వ్యక్తం చేశారు. ఈ ఉత్సవాల్లో భద్రాచలం పట్టణంలోని ప్రముఖులతో పాటు వందలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారి ఉత్సవాన్ని కన్నులారా వీక్షించి పునీతులయ్యారు.





# బాలుడి కిడ్నాప్ కేసును చేధించిన పోలీసులు

**-వివరాలు వెల్లడించిన ఏఎస్పీ రోహిత్‌రాజ్**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలంలో గత వారం రోజుల క్రితం కిడ్నాప్ అయిన బాలుడి కేసు మిస్టరీకి తెరపడింది. భద్రాచలం పట్టణంలోని అశోక్‌నగర్ కాలనీలో ఈ నెల 6వ తేదీన 8 సంవత్సరాల బాలుడు అదృశ్యమయ్యాడని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బాలుడి ఆచూకీ గురించి భద్రాచలం ఏఎస్పీ పర్యవేక్షణలో భద్రాచలం ఇన్స్‌పెక్టర్ మరియు సిబ్బంది అన్ని కోణాలలో దర్యాప్తు ముమ్మరం చేసి, భద్రాచలం పట్టణంలో ఉన్న సీసీ టీవీ ఫూటేజీలను పరిశీలించి వాటి ఆధారంగా కేసును చేధించి ముద్దాయిలను అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ విషయమై శనివారం భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజ్ తన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... అశోక్‌నగర్ కాలనీకి చెందిన కందుల అన్నపూర్ణ, ఆమె రెండో కూతురు అనూష, కొడుకు సాయిరాంలు డబ్బుపై అత్యాశతో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న బాలుడిని



కిడ్నాప్ చేసి అమ్మి సులభంగా డబ్బులు సంపాదించాలని పథకం పన్నారు. ఈ క్రమంలో వారు రాజమండ్రికి చెందిన బెండ తులసి అనే మహిళ ద్వారా డా.స్నేహలత, ఈసాక్‌గుణ్ణం అడ్వకేట్ దంపతులకు సంతానం లేనందున వారికి రూ.4.5లక్షలకు బాలుడిని అమ్ముటకు బేరం కుదుర్చుకున్నారు. కందుల అన్నపూర్ణ ఆమె రెండో కూతురు అనూష, కొడుకు సాయిరాంలు బాలుడిని గత కొంతకాలంగా మచ్చిక చేసుకుని అతని ఫోటోలు ఫోన్ ద్వారా డా.స్నేహలత, ఈసాక్‌గుణ్ణం, అడ్వొకేట్ దంపతులకు పంపారు. వారి పథఖంలో భాగంగా బాలుడిని చూపించుటకు 27.12.2022న రాజమండ్రికి తీసుకుని వెళ్ళి అదే రోజు తిరిగి భద్రాచలంకు తీసుకుని వచ్చారు. 06.01.2023న కందుల అన్నపూర్ణ ఆమె రెండో కూతురు అనూష, కొడుకు సాయిరాంలు బాలుడిని కిడ్నాప్ చేసి రాజమండ్రికి తీసుకు వెళ్ళి బెండ తులసి ద్వారా బాలుడిని డా.స్నేహలత, ఈసాక్ గుణ్ణం, అడ్వొకేట్ దంపతులకు బాలుడిని రూ.4.5లక్షలకు అమ్మి అందులో బెండ తులసికి రూ.50వేలు ఇచ్చారు. శనివారం ఉదయం నమ్మదగిన సమాచారం కందుల అన్నపూర్ణ, కందుల అనూష, కందుల సాయిరాంలను భద్రాచలం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా వారు తాము చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు. వారి నేర అంగీకారం ప్రకారం డా.స్నేహలత,ఈసాక్‌గుణ్ణం, బెండ తులసిలను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ముద్దాయిల వద్ద నుండి రూ.3.10లక్షల నగదు, 6 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం చైల్డ్‌లైన్ అండ్ డీసీపీయూనిట్ భద్రాద్రికొత్తగూడెం అధికారుల సమక్షంలో బాలుడిని తల్లిని అప్పగించడం జరిగిందని, పై ఆరుగురు ముద్దాయిలను జేఎఫ్‌సీఎం కోర్టు భద్రాచలం నందు హాజరుపరచడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ వెంట స్థానిక సీ.ఐ నాగరాజురెడ్డి ఉన్నారు.

# నూతన క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ**

*ఖమ్మం, జనవరి 14, ప్రభాతవార్త :*

ఖమ్మం గెరిల్లా పార్క్‌లో ఆర్థికశఖ, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఖమ్మం ఎంపీ రవిచంద్రతో కలిసి ఆర్థిక శాఖకు చెందిన డివిజనల్ అకౌంటన్స్ అదికారుల సంఘ రాష్ట్ర స్థాయి డరీ, నూతన క్యాలెండర్‌ను శనివారం ఆవిష్కరించారు. ప్రతీ యోటా హైదరాబాద్‌లో జరిగే ఈ ఆవిష్కరణ కార్యక్రమం మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మంలో నిర్వహించారు. కొన్నెళ్ళుగా పెండింగ్‌లో ఉన్న రివైజ్డ్ సర్వీస్ రూల్స్, ఇతర 22పెండింగ్ అంశాలపై ఐఏఎస్ అదికారి ఆధ్వర్యంలో ఆఫీసర్స్ కమిటీ వేసి సంఘం డిమాండ్ చేస్తున్న సమస్యలను పరిష్కరిస్తానని మంత్ర హరీష్‌రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ అదికారులైన డీఏవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం ఆర్థిక శాఖ వర్క్మన, అకౌంట్స్ పోరం కన్వీనర్ మహమ్మద్ మోహియుద్దీన్, కార్యదర్శి రాధారమణారెడ్డి, ట్రెజరర్ హాషం, కార్యవర్గం ఖాజా, , వెల్పుల శ్రీనివాస్, అనిల్, రాంబాబు, నవీన్, రవీందర్, శంకర్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లా అద్యక్ష కార్యదరుశ్రలు ఎంవీ రమణ, రవికుమార్, రాంబబు, నాగయ్య, పుష్పరాజ్, రామకృష్ణ, పుల్లారావు, మహిళా ప్రతినిధులు, కాంతకుమారి, మౌనిక, యశోద తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమ నిర్వహణ ఆహ్వాన పత్రిక ప్రతీ ఇంటికి చేరాలి

**- టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, జనవరి 14 - ప్రభాతవార్త:*



కంటివెలుగు కార్యక్రమ నిర్వహణ ఆహ్వాన పత్రిక ప్రతీ ఇంటికి చేరాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అధికారులను ఆదేశించారు. కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై శనివారం వైద్య, జిల్లా, మున్సిపల్ కమిషనర్లు, మండల, పంచాయతీ కార్యదర్శులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అంధత్వం నివారించడమే కంటి వెలుగు ప్రధాన ఉద్దేశమని అన్నారు. కంటిచూపు మందగిస్తే నివారణ చర్యలు చేపట్టడం వల్ల మందగమనాన్ని నివారించి తిరిగి చూపు కల్పించడానికి అవకాశం ఉందని, తద్వారా కంటి చూపును కోల్పోకుండా ఉంటామని అన్నారు. తెలియనితనం, నిర్లక్ష్యం వల్ల కంటిచూపు పూర్తిగా పోయే అవకాశం ఉన్నట్లు చెప్పారు. సరైన సమయంలో చికిత్సలు చేయకపోవడం వల్ల కంటి చూపు కోల్పోతున్నారని అన్నారు. ఆర్థిక స్థోమత లేని పగలిన కంటి అద్దాలనే వినియోగించడం వల్ల కంటిచూపు కోల్పోతారని, పరీక్ష అనంతరం గుర్తించిన సమస్య ప్రకారం కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తామని అన్నారు. ఈ నెల 18వ తేదీన మద్యాహ్నం ఒంటి గంటకు జిల్లాలో 48 కేంద్రాల్లో కార్యక్రమం ఏకకాలంలో ప్రారంభమవుతుందని, మండల, కంటివెలుగు ప్రత్యేక అధికారులు కార్యక్రమం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులు వారీగా తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం పకడ్బందీగా జరగాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ కంటి వెలుగు ద్వారా పరీక్షలు నిర్వహించుకోవడానికి అర్హులేనని చెప్పారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు ప్రతీ రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ సెలవురోజులతో పాటు శని, ఆదివారాల్లో కార్యక్రమం జరగదని అన్నారు. జిల్లాలో 18 సంవత్సరాలు పైబడిన వారు 7.90 లక్షల మంది ఉన్నట్లు జాబితా సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రతీ ఒక్కరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. కంటి పరీక్షలు నిర్వహణకు సిబ్బంది, వాహనాలు, కంటి పరీక్ష యంత్రాలు, ట్యాబ్స్, కంటి అద్దాలు అన్ని సర్వం సిద్దంగా ఉన్నట్లు చెప్పారు. కంటి వెలుగుకు వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్‌కార్డు వెంట తెచ్చుకోవాలని చెప్పారు. కంటివెలుగు కార్యక్రమం మంచిగా జరిగే విధంగా ఏర్పాట్లుండాలని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి శిరీష, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, తదితరులున్నారు.